'రాయిసెంటర్ల' పనితీరు

## అభినందనీయం

- సమన్వయంతో సమస్యల పరిష్కారం
- చదువుతో పాటు సంస్కృతి ముఖ్యం
- ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

2





# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 17 జూలై 2025 | ■ 13 పేజీలు





■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

అతను జె.కృష్ణ.. ఎన్ఆర్ఐగా ప్రజలకు పరిచయం చేసుకున్నాడు. ఏకే గ్రూప్ డిజిటల్ మైక్రో ఫైనాన్స్ చైర్మన్‌గా బిల్డప్ ఇచ్చాడు. సామాజిక సేవ కోసం వచ్చానని నమ్మబలికాడు.. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడమే తన లక్ష్యమన్నాడు. జనాన్ని ఆకర్శించేందుకు రెండు, మూడు సామాజిక కార్యక్రమాలు చేశాడు. వడ్డీ వ్యాపారుల కబంద హస్తల నుంచి పేదవర్గాల ప్రజలను కాపాడేందుకు తానే తక్కువ వడ్డీతో ఎలాంటి షూరిటీ లేకుండా రుణాలు ఇస్తానని చెప్పాడు. డిజిటల్ మైక్రో ఫైనాన్స్ పేరిట ఉట్నూర్, ఆదిలాబాద్, జైనూర్‌లో డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కార్యాలయాలు తెరిచాడు. తమ వద్ద పనిచేయడానికి సిబ్బంది కావాలని తన అనుచరులతో గ్రామాల్లో ప్రచారం చేయించాడు. అయితే డ్రెస్ కోడ్ కోసం రూ.20 వేలు ఇవ్వాల్సి ఉంటుందని, అది వేతనంలో జమ చేసి ఇవ్వడం జరుగుతుందన్నాడు. ఇది నమ్మిన దాదాపు 400 మందికిపైగా రూ.20 వేల చొప్పున అందించారు. అయితే మొదటి నెల వేతనం రాకపోయే సరికి వారు నిలదీశారు. మంగళవారం సాయంత్రం డబ్బులు ఇస్తామని హామీ ఇచ్చారు. తీరా బుధవారం వచ్చి చూస్తే కార్యాలయానికి తాళం వేసి ఉంది. సంబంధిత వ్యక్తుల ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయి. దీంతో తాము మోసపోయమని బాధితులు గమనించి తమకు న్యాయం చేయాలని కార్యాలయం ఎదుట బుధవారం బైఠాయించారు. బాధితులు ఆయా పోలీస్ స్టేషన్‌లకు వెళ్లి ఫిర్యాదు చేశారు.



# కృష్ణ ఫరార్..!




13

- డిజిటల్ మైక్రో ఫైనాన్స్‌లో ఉద్యోగాల పేరిట భారీ మోసం
- నాలుగు వందలకు పైగా నిరుద్యోగులతో జీవితాలతో చెలగాటం
- మైక్రోఫైనాన్స్‌లో ఉద్యోగం ఇచ్చేందుకు ఒక్కొక్కరి వద్ద నుంచి 20వేలు వసూలు
- ఉట్నూర్, ఆదిలాబాద్, జైనూర్‌లలో తెరిచిన మైక్రో ఫైనాన్స్ ఆఫీసులు..
- మైక్రో ఫైనాన్స్‌లో పని లేదు..జీతం లేదు
- ఎన్ఆర్ఐ నంటూ ప్రగల్బాలు..
- సామాజిక సేవ చేసందుకే వచ్చానని నిరుద్యోగులను నమ్మించిన ఘనుడు
- రిమ్స్‌లో రూ. కోటి 60 లక్షలతో పరికరాలను అందజేత అని ప్రచారం
- వడ్డీ వ్యాపారుల కబంద హస్థాల నుంచి కాపాడేందుకు పేదలకు డిజిటల్ మైక్రో ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తానని ప్రచారం..
- ఉద్యోగం పొందిన వారు జీతాలు అడిగితే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకొని ఫరారైన ఏకే గ్రూప్ సంస్థ చైర్మన్ కృష్ణ
- తాము మోసపోయమంటూ ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు
- పోలీసుల అదుపులో ముగ్గురు
- నిందితులను పట్టుకుంటాం : ఎస్పీ

## పీఎం జన్‌మన్ పథకం
## ఆదివాసీలకు వరం

- సంక్షేమం, అభివృద్ధిపైనే కేంద్ర ప్రభుత్వం దృష్టి
- గిరిజన, ఆదివాసీల ఆవాసాల అభివృద్ధే ప్రధాన ధ్యేయం
- రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి
- కేంద్ర రహదారుల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా



ప్రజా సంక్షేమం అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పోరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు. బుధవారం తిర్యాణి, ఆసిఫాబాద్, వాంకిడి మండలాల్లో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎమ్మెల్యేలు కోవలక్ష్మీ, పాల్వాయి హరీష్ బాబులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. తిర్యాణి మండలం సుంగాపూర్ గ్రామంలో గిరిజనులు సాంప్రదాయ గుస్సాడీ నృత్యంతో స్వాగతం పలికారు. శాటిలైట్ సెంటర్ పాఠశాల స్థల ప్రదాత టేకం భీమ్ పటేల్ విగ్రహాలకు పూజలు నిర్వహించారు.

## గ్రామాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి



ప్రకృతి వైపరీత్యాల పట్ల..

## అప్రమత్తంగా ఉండాలి

- ఎన్‌డీఆర్ఎఫ్‌టీ విన్యాసాలను పరిశీలించిన కలెక్టర్



వివరాలు 2లో

## టీబీజీకేఎస్ ఇన్‌చార్జిగా కొప్పుల

- ప్రకటించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- త్వరలోనే యూనియన్ విస్తృత స్థాయి సమావేశం
- కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి..
- తెలంగాణ భవన్‌లో సింగరేణి 11 ఏరియాల టీబీజీకేస్ ముఖ్య నాయకులతో కేటీఆర్‌తో కీలక సమావేశం..
- ఎమ్మెల్సీ కవిత దారెటు..!



11



## 23న లోకల్ కోడ్!

- ఎట్టకేలకు స్థానిక పోరుకు సర్కారు తొలి అడుగు..
- ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోండి ■ కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఆదేశాలు
- ఎంపీపీ, జెడ్పీ స్థానాలు విడుదల చేసిన ప్రభుత్వం
- పోలింగ్ సిబ్బంది వివరాలు మరోసారి పరిశీలించాలంటూ ఆదేశం
- గ్రామాల్లో మొదలైన సందడి ■ అశావహుల్లో ఆనందం..
- పెరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు ■ స్థానిక ఎన్నికలపై కీలక అప్డేట్..

హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ మేరకు తాజాగా జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకోవాలంటూ సూచించింది. పోలింగ్ సిబ్బంది వివరాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. దీంతో 23న స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ రానున్నట్లు ప్రచారం సాగుతోంది. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్లు సమాచారం. అధికారులకు అవసరమైన సూచనలు చేసింది. ఎంపీటీసీ ఎన్నికల తర్వాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు.

# ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




- వరదలు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం చర్యలు
- వరదల కారణంగా ముందస్తు చర్యలు చేపట్టేందుకు జిల్లా స్థాయిలో ఫ్లడ్ మాన్యువల్ తయారు
- జిల్లాలో విపత్తుల పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు కలెక్టర్ సూచన..





నిర్మల్, జూలై 16 (ప్రభాత సమాచారం)
జిల్లాలో వర్షాలు, అకాల వరదలు సంభవించిన సందర్భంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం చించోలి.బి సమీపంలోని ప్రభుత్వ మైనారిటీ పాఠశాలలో నిర్వహించిన విపత్తు నిర్వహణ శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి వచ్చిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం సహాయక విన్యాసాలు, ప్రజలకు అవగాహన కల్పించే ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించి, బృంద సభ్యుల పనితీరును అభినందించారు. వారి వద్ద ఉన్న ఆధునిక పరికరాల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో అవి ఎలా ఉపయోగపడతాయన్న అంశాలపై కలెక్టర్ అధికారులనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా గోదావరి స్వర్ణ, ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలు, జీఎన్ఆర్ కాలనీ తదితర లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు వరదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరదల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టేందుకు జిల్లా స్థాయిలో ఫ్లడ్ మాన్యువల్ తయారు చేసినట్లు పేర్కొన్నారు. కడెం, ఖానాపూర్, సారంగాపూర్, దస్తురాబాద్, భైంసా మండలాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు గత 15 రోజులుగా ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం పని చేస్తుందని తెలిపారు. వరదల వలన ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విపత్తు సమయంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూమ్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మైనార్టీ పాఠశాల ప్రాంగణంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసీల్దార్ రాజు, ఎంపిడిఓ లక్ష్మీకాంతం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవచ్చు






- రాయి సెంటర్ల పనితీరుపై ప్రశంస
- చదువుతోనే ఆదివాసీల అభివృద్ధి సాధ్యం..
- రాయి సెంటర్ సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)
ఇంద్రవెల్లి మండలం గిన్నెర గ్రామంలో జరిగిన రాయి సెంటర్ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆదివాసీ రాయిసెంటర్ సభ్యులు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు అభివృద్ధి చెందాలంటే చదువు చాలా ముఖ్యమైనదని యువతకు పిల్లలకు చదువుపై ఉన్న ప్రాముఖ్యతను తెలియజేసి చదువుకునేందుకు ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా ఆదివాసి సంస్కృతిని కాపాడుకుంటూ భావితరాలకు తమ సంస్కృతిని తెలియజేయాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో వేలిముద్రలను ఉపయోగించి ఏటీఎంల ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి జిల్లాలో పండించకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గంజాయి జీవితాలను నాశనం చేస్తుందని గంజాయి వల్ల ప్రభుత్వ పథకాలు లభించవని తెలిపారు. మహిళలు ప్రజలు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్న వైద్యులను సంప్రదించాలని బాబాలను,తాయత్తులను నమ్మవద్దన్నారు. ఎలాంటి సమస్యలున్న ఆదిలాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం అందుబాటులో ఉంటూ పూర్తి సహాయ సహకార్యలు అందిస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించేవారు స్వయంగా తన ద్వారా నిర్వహించబడే 871265 9973 నెంబర్‌కి వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్, ఉట్నూర్ సీఐ ఎం ప్రభాకర్, ఇంద్రవెల్లి ఎస్ఐ సాయన్న సిబ్బంది పాల్గొన్నారు.




## పీఎం జన్‌మన్ పథకం
# ఆదివాసీలకు వరం

### కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా

ఆసిఫాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం జన్‌మన్ పథకం ఆదివాసీ గిరిజనుల గ్రామాల అభివృద్ధికి ఓ వరమని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు,జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, సీనియర్ నేత అరిగేలా నాగేశ్వరరావు, కోట్నాక విజయ్ కుమార్ లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో 117 వెనుకబడిన జిల్లాలు ఉన్నాయని, ఆయా జిల్లాల్లోని మారుమూల గ్రామాల గిరిజనులకు విద్యా, వైద్యం, తాగునీరు, రోడ్డు వంటి మౌలిక సౌకర్యాలు కల్పనే లక్ష్యంగా కేంద్రం పనిచేస్తుందని చెప్పుకొచ్చారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం పథకాల అమలు తీరు బాగుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు సమన్వయంతో పని చేస్తూ లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం పథకాల అందించేలా కృషి చేయాలని కోరారు. అంతకుముందు వాంకిడి సర్కార్ దవాఖానాను సందర్శించి మందుల స్టాక్ రూంని తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న సేవలపై ఆరాతీశారు. ఆస్పత్రిలో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచి. మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. అనంతరం లింబుగూడలో పీఎం జన్‌మన్ పథకం కింద నిర్మించిన మల్టీ పర్పస్ సెంటర్ ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## రాష్ట్రస్థాయి పోటీకి
# కిష్టాపూర్ విద్యార్థిని

జన్నారం, జూలై 16 (ప్రభాత సమాచారం)
జన్నారం మండలంలోని కిష్టాపూర్ జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఆకుల అనన్య రాష్ట్రస్థాయి కామిక్ పోటీలకు ఎంపికయ్యారు. డ్రగ్స్, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యాశాఖ నిర్వహించిన కామిక్ పోటీలలో ఆమె జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అనన్యను డీఈవో యాదయ్య, ఎంఈఓ విజయ్ కుమార్, పాఠశాల హెచ్ఎం రాజన్న, ఉపాధ్యాయులు అభినందించారు.



# తీన్మార్ మల్లన్నపై దాడి అమానుషం

ముథోల్, జూలై 16 (ప్రభాత సమాచారం)
తీన్మార్ మల్లన్నపై దాడి చేయడం అమానుషమని బీసీ ఐక్య కార్యాచరణకమిటీ సభ్యులు పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లోని న్యూ బస్టాండ్ సమీపన రోడ్డుపై బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీసీ బిడ్డ తీన్మార్ మల్లన్న పై, కార్యాలయం పైఅన్యాయంగా దాడి చేశారని వారు పేర్కొన్నారు. బీసీలపై ప్రతిరోజు ఏదో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆరోపించారు. ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నపై దాడి చేయడం అవివేకమన్నారు. ఎవరైనా తప్పు చేస్తే న్యాయబద్ధంగా రాజ్యాంగబద్ధంగా,చట్టపరమైన చర్యలకు వెళ్లాలి కానీ, చట్టాన్ని చేతుల తీసుకోవడం, దౌర్జన్యం చేయడం సబాబు కాదని అన్నారు. ఎమ్మెల్సీ కవిత బీసీ బిడ్డలపై, దౌర్జన్యంగా దాడులు చేస్తే తగిన గుణ పాఠం చెబుతామని వారు హెచ్చరించారు. నిత్యం ప్రజా సమస్యలపై స్పందించే సీనియర్ జర్నలిస్టు తీన్మార్ మల్లన్నను దాడులతో భయపెట్టి, గొంతు నొక్కాలని చూస్తున్నారని వారు పేర్కొన్నారు. భావప్రకటనా స్వేచ్ఛను హరించడం అప్రజాస్వామికమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముథోల్ తాలుకా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రమేష్, గజేందర్, మాజీ సర్పంచ్ అనిల్, మండల బిజెపి అధ్యక్షులు పోతన్న, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.



# జీపీ కార్మికుల జీతాలు ఇప్పించండి

కుభీర్, జూలై 16 (ప్రభాత సమాచారం)
జీతాలు సకాలంలో ఇప్పించాలని కుభీర్ గ్రామ పంచాయతీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం గ్రామపంచాయతీ కార్మికులు కుభీర్ ఎంపీడీఓ సాగర్ రెడ్డిని కలిసి సమస్యలను తెలిపారు. గత మూడు నెలల నుంచి జీతాలు లేక నిత్యావసర సరుకులు కొనుగోళ్లు చేయడానికి డబ్బులు లేక, ఇబ్బందులు పడుతున్నామన్నారు. చాలి చాలని ఇచ్చే వేతనాల్లో కార్మికుల గైర్హాజరు పేరుతో వేధిస్తున్నారని మండల అధికారికి తమ గోడును వెళ్లగక్కారు. ఇందుకు ఎంపీడీఓ సానుకూలంగా స్పందించి, రెండు రోజుల్లో కార్మికుల వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్ సింగ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా
# సౌకర్యాలు కల్పించాలి

- విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి
- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- విద్యార్థుల భోజనానికి నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 16 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డితో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలి పారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లి దండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. పాఠశాల, విద్యాలయంలో కిటికీలు, తలుపులు, మూత్రశాలలు, ఫ్యాన్లు, లైట్లు ఇతర పాడైన





వాటిని పరిశీలించి మరమ్మతులు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న మూత్రశాలల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభాత సమాచారం కథనానికి స్పందన

## విద్యార్థులను తమ సొంత
# పిల్లల్లా చూసుకోవాలి

- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు
- కుభీర్ కస్తూర్బా గాంధీ, గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**కుభీర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

'పెట్టిందే తిను.. అదే మెనూ' అనే శీర్షికతో 'ప్రభాత సమాచారం' దినపత్రిలో ప్రచురితమైన వార్తకు స్పందించి ఎంఈఓ విజయ్ కుమార్ పాఠశాలలను తనిఖీ చేశారు. బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ పాఠశాలల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అదే విధంగా సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని ఆయన సూచించారు. తల్లిదండ్రులను వదిలి ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులను తమ సొంత పిల్లల్లా చూసుకుంటూ మెనూ ప్రకారం ప్రభుత్వం నిర్దేశించినవి అన్ని ఇవ్వాలన్నారు. సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. బాలికల విద్యాలయాలు కాబట్టి నైట్ డ్యూటీలో పనిచేసే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. బాలశక్తి ప్రోగ్రాంను సక్రమంగా అమలు చేయాలన్నారు. తల్లిదండ్రులు మనపై నమ్మి పిల్లలను వదిలి వెళ్తున్నారు జాగ్రత్తగా చూడాలని, వాళ్లకు న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యా ప్రమాణాలను పరిశీలించారు.

# హత్యాయత్నం కేసులో నలుగురు అరెస్ట్



**ముధోల్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

ముధోల్ మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామానికి చెందిన నలుగురు నిందితులను హత్య యత్నం కేసులో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ముధోల్ సిఐ మల్లేష్ తెలిపారు. ముధోల్ సర్కిల్ పోలిస్ స్టేషన్ కార్యాలయంలో ఈ కేసు సంబంధించిన వివరాలను సీఐ బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సిఐ కథనం ప్రకారం.. మండలంలోని ఎడ్ బిడ్ గ్రామానికి చెందిన సాయన్న కు వరుసకు మామయ్య అయిన కాశీరాంకు సంబంధించిన 3-09ఎకరాల వ్యవసాయ చేనును గతం నుండి సాగుచేసేవాడు. అయితే కాశిరాం అనే వ్యక్తి సుమారు ఆరు నెలల క్రితం మృతి చెందాడు. ఈ సంవత్సరం ఖరిఫ్ లో చేనులో మృతుడు కాశిరాం కు వరుసకు కొడుకు అయిన నారాయణ మొదటి సారి కంది విత్తాడు. ఈ విషయం తెలుసుకున్న గతం నుండి సాగు చేస్తున్నా సాయన్న తన తో కుటుంబ సభ్యులులైన భార్య ముత్తవ్వ, కూమార్తెలు సంధ్యా రాణి, స్వప్నలతో కలిసి మళ్ళీ అదే చేను కు వేళ్ళి దున్నుతుండగా ఈ విషయం తెలుసుకున్న ముందు కంది పంట విత్తిన నారాయణ, నర్సయ్య, రుక్మబాయి, అనితలు చేనులకు వేళ్ళి అడ్డుకున్నారు. దీంతో సాయన్నతో పాటుఅతని కుటుంబ సభ్యుల పై కర్రలతో, గొడ్డలితో నిందితులు దాడి చేశారు. గాయాల నొప్పి బరించలేక బాధితులు అరవడంతో దాడి చేసిననలుగురు నిందితులు నారాయణ, నర్సయ్య, రుక్మవ్వ, అనితలు అక్కడి నుండి పరారయ్యారు. దీంతో బాధితులు 100 కాల్ కు డయల్ చేయడంతో హూటహుటిన ముధోల్ ఎస్సై బిట్ల పెర్సెస్, తన సిబ్బందితో సంఘటన స్థలానికి వేళ్ళి తీవ్ర గాయాలపాలైన బాధితులను చికిత్స నిమిత్తం భైంసా ఏరియాఆసుపత్రికి తరలించారు. బాధితుడు కుటుంబ సభ్యురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముధోల్ పోలీసులు కేసు నమోదు చేశారు. నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్సై బిట్ల పెర్సెస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్

**లక్షెట్టిపేట, జూలై 16 (ప్రభాత సమాచారం)**

లక్షెట్టిపేట పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో బుధవారం గృహహింస చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ మాట్లాడుతూ... లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం, మండల మహిళలకు గృహహింస చట్టాల పై అవగాహన కల్పించారు. మహిళా చట్టాలు, గృహహింస చట్టంపై మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు శరీరకంగా, మానసికంగా, అరికట్టాలంటే మహిళలలో చైతన్యం రావాలన్నారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటిపరిష్కారంతో పాటు వాటికి సంబంధించిన చట్టాల




పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అంతకు ముందు అధి కారులు జూనియర్ సివిల్ జడ్జిని సన్మానించారు. కార్యక్రమంలో పీడీ రౌఫ్‌ఖాన్, సీడీపీవోరేష్మా, ఎంపీడీవో సరోజ, బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న, న్యాయవాదులు, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఏవోగా చత్రు నాయక్

**మంచిర్యాల, జూలై 16 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ)గా భుక్యా చత్రు నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. కరీంనగర్ జిల్లా ఎఫ్‌టిసిలో డిడిగా విధులు నిర్వహించిన చత్రు నాయక్ బదిలీపై మంచిర్యాల జిల్లా డిఏఓగా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన చత్రు నాయక్ కు ఏడిఏలు గోపాల్, సురేఖ, వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాస్, ఫారిహన్, తరుణ్ బొకే అందజేసి స్వాగతం పలికారు.





## విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో

# విద్యాబోధన చేయాలి

- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి
- బడిమానేసిన పిల్లలను గుర్తించాలి..
- తిరిగి వారిని బడిలో చేర్పించేలా చూడాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 16 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రం లోని గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్తో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజన శాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల లో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట



పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. పాఠశాల, విద్యాలయంలో కిటికీలు, తలుపులు, మూత్రశాలలు, ఫ్యాన్లు, లైట్లు ఇతర పాడైన వాటిని పరిశీలించి మరమ్మతులు చేసేందుకు అవస రమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో పాడయిన ఆర్.ఓ. ప్లాంట్ను మరమ్మత్తు చేసి పునఃరుద్ధరించి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అరుణాచలం, శ్రీరంగం

# వెళ్లిన ఆర్టీసీ బస్సు

**నిర్మల్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ డిపో నుండి పుణ్య క్షేత్రలకు విహార యాత్రలకు బస్సులు నడుపుతున్నారు. దానిలో భాగంగా ఈ రోజు నిర్మల్ బస్టాండ్ నుండి అరుణాచలం, పలని, రామేశ్వరం, శ్రీరంగం సూపర్ లగ్జరి బస్సు బయలు దేరినట్లు డిపో మేనేజరు కే.పండరి తెలిపారు. ఆధ్యాత్మిక క్షేత్రలకు విహార యత్రలకు మీరు కోరుకున్న చోటికి బస్సులు నడుపుతామని ఆయన తెలిపారు. అరుణాచలంనికి ఇంతకు ముందు చాలా సార్లు వెళ్లి వచ్చిందని ఇప్పుడు ప్రయాణికుల కోరిక మేరకు మళ్ళీ ట్రిప్ వేశామని, త్వరలో ప్రయాగ్ రాజ్, కాశీ, అయోధ్య, యాదగిరిగుట్ట, స్వర్నగిరి, పండరిపూర్ బస్సులు నడుపుతామని 30 మంది ప్రయనికులు ఉంటే మీ గ్రామానికే బస్సు పంపుతామని డిపోమే నేజర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9959226003, 8328021517, 7382842582లో సంప్రదించాలన్నారు.

# రైతులను కలిసిన కేంద్ర మంత్రి

**రెబ్బెన, జూలై 16 (ప్రభాత సమాచారం)**

రెబ్బెన మండలం గోలేటి ఓపెన్ కాస్ట్‌లో భూములు కోల్పోతున్న సోనాపూర్ రైతులను బుధవారం కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల రోడ్డు రవాణా హైవేల శాఖ సహాయ మంత్రి శ్రీహర్ష మల్హోత్రా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎకరాకు 60 లక్షల నష్టపరిహారంతో పాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలి







- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటైన చిన్నపిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, చిన్నారులకు అన్ని రకాల వైద్య సేవలు మెరుగ్గా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఔట్ పేషెంట్ వార్డుల్లో చికిత్స కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కాలానుగుణ వ్యాధుల కారణంగా రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రోజువారీగా ఓపీ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రిలోని మందుల గదులు, టీకా నిల్వలపై వివరాలు తెలుసుకుని, అవసరమైనన్ని మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలతో వైద్యం అందించడం జరుగుతుందని భరోసా కల్పించారు. అనంతరం ల్యాబొరేటరీ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న పరీక్షల వివరాలు తెలుసుకుని, అవసరమైన అన్ని రోగ నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రిలో పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు జీడియాట్రిక్ వార్డును పరిశీలించిన కలెక్టర్, వృద్ధులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. అవసరమైతే అదనపు సిబ్బంది నియమించి, పరిశుభ్రత, ఔషధాల లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, అవుట్‌పోస్ట్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ఏర్పాట్లను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి పర్యవేక్షకుడు గోపాల్ సింగ్ పాల్గొన్నారు.

## కల్లు తయారీ, విక్రయ కేంద్రాలపై

# ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు

**మంచిర్యాల, జూలై 16 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో నిర్వహిస్తున్న కల్లు తయారీ కేంద్రంపై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం ఆకస్మిక దాడులు చేశారు. తయారీ కేంద్రంలో లభించిన తెల్లకల్లు శాంపిళ్లను సేకరించారు. ఆ బాటిళ్లకు నిబంధనల ప్రకారం సీల్ వేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ సీఐ సమ్మయ్య మాట్లాడుతూ.. కొన్ని రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన కల్తీ కల్లు ఘటన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా రైడింగ్స్ జరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా దాడులు నిర్వహించినట్లు సీఐ సమ్మయ్య తెలిపారు. సేకరించిన తెల్ల కల్లు బాటిళ్లను సీజ్ చేసి నిజామాబాద్‌లోని



కెమికల్ ల్యాబ్‌కు తరలించినున్నట్లు వెల్లడించారు. అక్కడి నుంచి రానున్న రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది సాగర్, రమేశ్, కవిత పాల్గొన్నారు.

# 'వేతనాలు ఇప్పించండి'

**ఆదిలాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల జూన్ నెల వేతనాలు ఖాతాల్లో జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవేందర్ డిమాండ్ చేశారు. బుధవారం రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌ను కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. కృష్ణ ఏజెన్సీ తమగడువు ముగిసిందని వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రావాల్సిన వేతనాలు చెల్లించాలన్నారు.





## పంచాయతీని సందర్శించిన
# ఎస్ఎస్జీ పరిశీలకురాలు

**ఖానాపూర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామపంచాయతీని స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణులు కార్యక్రమం పరిశీలకురాలు కల్పన సందర్శించారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్ల లభ్యత, ద్రవ వ్యర్థాల నిర్వహణ గురించి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి పాఠశాలలను, సెగ్రిగేషన్ షెడ్ను సందర్శించారు. బహిరంగ మలవిసర్జన గ్రామంలో జరగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్ రావు తదితరులు ఉన్నారు.

# టెస్సా డైరీ ఆవిష్కరణ



**నిర్మల్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
జిల్లా గణాంక శాఖ ఉద్యోగుల టెస్సా (తెలంగాణ ఎకనమిక్ స్టాటిస్టికల్ సబార్డినెట్స్ అసోసియేషన్) సంఘ డైరీని బుధవారం సాయంత్రం జిల్లా గణాంక శాఖ కార్యాలయంలో అధ్యక్ష, కార్యదర్శుల సమక్షంలో జిల్లా గణాంక శాఖ అధికారి జీవరత్నం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గణాంక శాఖ అధికారులు రవీందర్, శ్రీకాంత్, హరీష్, ప్రశాంత్, సంఘ అధ్యక్ష, కార్యదర్శులు జాదవ్ సాయి కృష్ణ, రాథోడ్ నరేష్ పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ దుకాణంలో చోరీ



**చింతలమానేపల్లి, జూలై 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని డబ్బా ఎక్స్ రోడ్లో ఉన్న శ్రీ సాయి ఫెర్టిలైజర్ దుకాణంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఫెర్టిలైజర్ దుకాణం యజమాని అధికం మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి 7 గం సమయంలో షాపును శ్రీకాంత్ అనే వ్యక్తి షాప్ బంద్ చేసి ఇంటికి వెళ్లాడు. బుధవారం ఉదయం వచ్చి చూడగా షాపు ముందు ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ధ్వంసం చేసి ఉన్నాయి. దీంతో దుకాణంలో సామాన్లు చిందరవందరగా పడి ఉండడంతో కౌంటర్లో ఉన్న రూ.60 వేలు, హార్డ్ డిస్క్, ఇతర సామగ్రిని దుండగులు ఎత్తుకెళ్లారు. యజమాని మహేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

**ఉట్నూర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ మండలం పులిమడుగు గ్రామంలో బుధవారం ఎంపీడీవో రాంప్రసాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంతోష్ జాదవ్ లతో కలిసి ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. అర్హులైన వారికి గృహాల మంజూరు జరుగుతుందన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి



## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ కళాశాలలలో మౌలిక వసతులు కల్పించేందుకు నిర్వహించిన సమీక్షా సమావేశం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు, మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో మొత్తం 13 ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయని, 2417 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాల సంఖ్యను పెంచేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మెరుగైన విద్య బోధనతో పాటు అవసరం ఉన్న కళాశాలల్లో పైకప్పుల లీకేజీలు, మరమ్మత్తులు, అదనపు మరుగుదొడ్లు, ఫ్లోరింగ్, ఆర్.ఓ ప్లాంట్, తలుపులు, కిటికీలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు నివేదిక అందజేయాలని సూచించారు. అవసరమైన చోట ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా పనులు చేపట్టాలని, దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ఇంట ర్మీడియట్ విద్యాధికారి పరశురాం, అధికారులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 49ను రద్దు చేయాలని
# వినతిపత్రాలు అందజేత



**చింతలమానేపల్లి, జూలై 16 (ప్రభాత సమాచారం)**
కాగజ్నగర్,ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో ఫారెస్ట్ కన్జర్వేషన్ సంభందించిన జీవో నెంబర్ 49ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఆదివాసీ సంఘాలు నిరసనలను కొనసాగిస్తున్నాయి. ఇందులో భాగంగా బుధవారం మండలంలోని తహసీల్ కార్యాలయంలో తహశీల్దార్ మాడావి దౌలత్ కుమార్, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఎఫ్ఆర్వో ఇక్బాల్కు తుడుం దెబ్బ, ఆదివాసీ సంఘ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. ఆదివాసీ సంఘ నాయకులు మాట్లాడుతూ పేసా చట్టం ప్రకారం జీవో నెంబర్ 49ను రద్దు చేయాలని ప్రతి గ్రామంలో గ్రామసభ తీర్మానం చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా జీవో నెంబర్ 49ను తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి సుగుణాకర్,ఆదివాసీ నాయకులు కుమురం కనకయ్య, ఎదుల సాగర్, కత్తెర్ల భీమేష్, సిడాం పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి
# ప్రాణదాతలుగా నిలువాలి

**తానూర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్సై షేక్ జుబేర్ అన్నారు. మండల కేంద్రంలో ఓంకార్ డే కేర్ హాస్పిటల్ డాక్టర్ చంద్రకాంత్ ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని, రక్తదానంతో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అన్ని దానాల కన్నా రక్త దానం గొప్పదని, అలాంటి దానాన్ని చేయడానికి ముందుకు వచ్చిన దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తాడేవారు విఠల్, జాదవ్ మాధవరావు పటేల్, నాయకులు శివాజీ పటేల్, పుండ్లిక్, సదాశివ్ పటేల్, చక్రధర్ పటేల్, గోవింద్ పటేల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ సమస్యల సాధనకు ఎస్టీయూ కృషి



**తాండూర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల సాధనకు రాష్ట్రోపాధ్యాయ సంఘం 75 సంవత్సరాలుగా అలుపెరగని కృషి చేస్తుందని ఆ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు భట్టారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని రేచిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులకు సభ్యత్వం నమోదు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ పారదర్శకంగా చేయాలని, పాఠశాల స్థాయిలో కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో మండల విద్యాధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా విద్యాధికారి ఉపాధ్యాయుల యొక్క వృత్తిపరమైన పనులను వెంటనే పూర్తిచేయాలని కోరారు. ఉద్యోగ, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, స్థానిక సంస్థల ఎన్నికలకంటే ముందే ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కేసు విచారణలో
# జాప్యం చేస్తే ఊరుకోం
### బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్కుమార్

**పెంచికల్పేట్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని అగర్గూడకు చెందిన రాజశేఖర్ కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హత్య ఘటన చోటుచేసుకుని నెలరోజులు కావస్తున్నా ఇంతవరకు కేసు పురోగతి లేదని అసహనం వ్యక్తం చేశారు. నిందితుడు బెయిల్ మీద బయటకి వచ్చాడని, సాక్షులను బెదిరింపులకు గురిచేసే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు కేసు విచారణలో జాప్యం చేస్తున్నారని, ఇప్పటివరకు సాక్షుల వాంగ్మూలం సేకరించలేదని ఆరోపించారు. కేసులో కీలకమైన ఆధారాలు, సాక్షులు, రాజశేఖర్ మరణ వాంగ్మూలం ఉన్నా, కేసులో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. రాజశేఖర్ ఆత్మహత్యకు కారణం కృష్ణతో పాటు ఆయన సతీమణి పాత్ర కూడా ఉందని బాధితులు ఆరోపిస్తున్నా అధికారులు ఎందుకు ఆమెపై కేసు పెట్టడం లేదని నిలదీశారు. పేద కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట కార్యకర్తలు షరీఫ్, బాబాజీ, దేవాజీ, నవీన్, అనూప్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అమ్మవారికి బోనాలు

**ఆసిఫాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
ఆషాడ మాసం పురస్కరించుకొని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు తెలంగాణ సాంప్రదాయ దుస్తులను ధరించి అమ్మవారికి బోనం సమర్పించారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుకన్య,ఉపాధ్యాయురాలు, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి





- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- పాఠశాలను సందర్శించి సమస్యలను గుర్తించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 16 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని గ్రామపంచాయతీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఆపరేటర్లతో గ్రామాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల భవనాలలో నెలకొన్న మరమ్మత్తుల వివరాలతో నివేదిక రూపొందించాలని, విద్యార్థులకు అందించే త్రాగునీరు, మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి ఒక రోజు అక్కడ నిద్రించాలని, మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. జిల్లాలో పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ప్రభుత్వంచే గుర్తించబడిన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన పంట సాగు మెళకువలను అందించాలని తెలిపారు. నివాస స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఆర్థిక సహాయం పొందుతున్న లబ్ధిదారులు నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టడంతో పాటు నిబంధనలకు అనుగుణంగా నిర్మించిన బేస్మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో అంతర్గత రహదారుల నిర్మాణాలు, మరమ్మత్తులు త్వరగా పూర్తి చేసేలా పనులను పర్యవేక్షించాలని తెలిపారు. రేషన్కార్డుల కొరకు అందిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి నిబంధనల ప్రకారం మంజూరు చేసే విధంగా ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, ఈ క్రమంలో నీటి ట్యాంక్ మోటార్లు, పైప్ లైన్ల లీకేజీ మరమ్మత్తులను తక్షణమే చేపట్టిన నీటి సరఫరాను పునఃరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేలా సాంకేతిక పరిజ్ఞానంపై ఉచిత శిక్షణ అందించాలన్నారు. నర్సరీలలో మొక్కల పెంపకం నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని, అర్హులైన జాబ్కార్డులు కలిగిన ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు పాల్గొన్నారు.




## మానవ అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**తాంసి, జూలై 16 (ప్రభాత సమాచారం)**
మానవ అక్రమ రవాణా చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని జిల్లా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ అధికారి జోగేంద్ర సింగ్ హెచ్చరించారు. బుధవారం తాంసి మండలం పొన్నారి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాలల హక్కులు, మానవ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వాలంటీర్ గంగన్నతో కలిసి గ్రామస్థులకు చైల్డ్ లేబర్, మానవ అక్రమ రవాణా ప్రభావాలు, దీనివల్ల కలిగే నష్టాలను వివరించారు. బాల కార్మికులను పనుల్లో నియమించుకుంటే శారీరకంగా, మానసికంగా నష్టం జరుగుతుందని తెలిపారు. మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు అనేక కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయని గుర్తు చేశారు. చిన్నారులను బడులకు కాకుండా పనులకు వెళ్లాలని బలవంతపెడితే, ఇతర ప్రాంతాలకు తరలిస్తే శిక్షలు తప్పవని హెచ్చరించారు. అనుమానాస్పద కదలికలు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగన్న, మాజీ ఎంపీటీసీ విలాస్, గంగన్న, రామన్న, శివలింగయ్య, అశోక్, శివన్న పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### బాలశక్తి కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన
### నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**మామడ, జూలై 16 (ప్రభాత సమాచారం)**
పాఠశాల వాతావరణం, ఎన్సీసీ విన్యాసా లు, క్రమశిక్షణతో కలిగిన విద్యార్థులు ఉండడం తనకెంతో నచ్చాయని, ఇటువంటి పాఠశాల ఎక్కడ చూడలేదని అడి షనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. బుధవారం మండ లంలోని పొన్కల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలశక్తి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు. తూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఈ బాలశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రు లకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో ఏస్ట్రోనామి ల్యాబ్ ఏర్పాటైనం దున విద్యార్థులు ఉపయోగించుకోవాలని, అలాగే ప్రతి విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకోవాలని సూచించారు. పదవ తరగతి పరీక్ష కేంద్రం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. బాలశక్తి కార్యక్రమానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ రాజేందర్, జిల్లా బాలశక్తి కోఆర్డినేటర్ సౌమ్య, డిఈఓ రామారావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఎంపీ డీవో సుశీల్ రెడ్డి, ఎంఈఓ వెంకటరమణారెడ్డి, ప్రధానోపా ధ్యాయులు అరవింద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఘనంగా బోనాలు




**ఆసిఫాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
ఆషాఢమాసం పురస్కరించుకొ ని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు తెలంగాణ సాంప్రదాయ దుస్తులను ధరించి అమ్మవారికి బోనం సమర్పించారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుకన్య, ఉపాధ్యా యురాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### కేంద్ర సహాయమంత్రి హర్ష మల్హోత్రా

**వాంకిడి, జూలై 16 (ప్రభాత సమాచారం)**
అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కేంద్ర రోడ్లు, రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయమంత్రి హర్ష మల్హోత్రా అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యశాలలో మందుల నిల్వలు, రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా వైద్యాదికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. గర్భిణులు సకాలంలో అవసరమైన పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మండలంలోని లింబుగుడ గ్రామంలో పీవీటీజీ ప్రధాన మంత్రి జన్ మన్ పథకం కింద రూ. 60 లక్షలతో నిర్మించిన బహుళార్థక ప్రయోజన కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో గల అంగన్‌వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రం, కంప్యూటర్ తరగతి గది, పంచాయతీ కార్యదర్శి గదిని పరిశీలించారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్ తరగతులను విద్యార్థులతో కలిసి వీక్షించారు. గ్రామాలలో మహుళార్థక ప్రయోజన కేంద్రాలు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పారు. ఈ కేంద్రాల ద్వారా అన్ని రకాల సేవలు ఒకే చోట అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంతకు ముందు గ్రామానికి వచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి, అధికారులతో కలిసి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ చేశారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడేపు భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా వైద్య శాఖ అధికారి సీతారాం, అధికారులు పాల్గొన్నారు.

## వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

**ఆసిఫాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
దేశంలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర రోడ్డు రవాణా కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా వెల్లడించారు. బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలంతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఝార్కండ్ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎంతో గొప్పగా అమలువుతున్నామయని చెప్పారు. దేశ వ్యాప్తంగా వెనకబడిర ప్రాంతాల్లో అలాగే అమలు చేసే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం తాగునీరు అందించే లక్ష్యంగా ప్రధాన మంత్రి యోజనల పేరుతో వివిధ రకాల పథకాలు అమలు చేస్తున్నామన్నారు. దేశంలో 140 కోట్ల జనాభా సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నామని వివరించారు. దేశంలోని అకాంక్షిత జిల్లాలోని ఒక్కో మంత్రి పర్యటించి పరిస్థితి తెలుసుకుంటున్నారని అన్నారు. దీనిలో భాగంగా జిల్లాకు వచ్చిన తనకు జిల్లా ప్రజలు ఇచ్చిన స్వాగతం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. జిల్లాలో నేషనల్ హైవే నిర్మించామని అన్నారు. అయితే ఇతర రోడ్ల అభివృద్ధి కావాల్సి ఉందని వాటికి కావాల్సిన అటవీ అనుమతులు వచ్చే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

# సంక్షేమం,అభివృద్ధిపైనే కేంద్రం దృష్టి

## కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా



**ఆసిఫాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

ప్రజా సంక్షేమం అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు. బుధవారం జిల్లాలోని తిర్యాణి, ఆసిఫాబాద్ వాంకిడి మండలాల్లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మీ, పాల్వాయి హరీష్ బాబులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. తిర్యాణి మండలం సుంగాపూర్ గ్రామంలో గిరిజనులు సాంప్రదాయ గుస్సాడీ నృత్యం ద్వారా స్వాగతం పలికారు. పి.వి.టి.జి.ల దేవతల ఫోటోలకు, శాటిలైట్ సెంటర్ పాఠశాల స్థల ప్రదాత టేకం భీమ్ పటేల్ విగ్రహాలకు పూజలు నిర్వహించారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం లో భాగంగా పి.వి.టి.జి.ల కొరకు ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం వాకిలి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల నిల్వలను పరిశీలించారు రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ప్రజలకు మెరుగైన వైద్యం అందించే దిశగా వైద్యులు సిబ్బంది కృషి చేయాలన్నారు. లింకు కూడా గ్రామంలో ప్రధానమంత్రి జన్మాన్ పథకం నిర్మించిన ప్రయోజన కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రాల ద్వారా అన్ని సేవలు ఒకే చోట అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న తెలిపారు. ఆసిఫాబాద్ మండలం జనకాపూర్‌లో 19 లక్షలతో నిర్మించిన ఆదర్శ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలు బాలింతలు పిల్లలకు అందిస్తున్న పోషక ఆహారంపై సమీక్షించారు. భారత్ ఎలక్ట్రానిక్ డిలిటెడ్ సౌజ న్యంతో ఏర్పాటు చేసిన సంచార సైన్స్ ప్రయోగశాల వాహనాన్ని పరిశీలించారు. పలు సందర్భాలలో మంత్రి మాట్లాడుతూ ఆధార్ కార్డులు లేని వారిని గుర్తించి వెంటనే ఆధార్ కార్డులు జారీ చేయాలని తెలిపారు. ఆర్థిక అక్షరస్యత స్టాల్ పరిశీలించి ఆదివాసి గిరిజనులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రధానమంత్రి జీవనజ్యోతి, అటల్ బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ముద్ర రుణాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ బ్యాంకు లింకేజీలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రధాన మంత్రి జన్ మన్ పథకం క్రింద పి.వి.టి.జి. గిరిజనులకు 11 రకాల వ్యాధుల పరీక్షలు నిర్వహించి వ్యాధి తీవ్రతను గుర్తించి అవసరమైన మం దులు, శాస్త్ర చికిత్సలు అందించాలని, పి.వి.టి.జి. గ్రామాలలో మొబైల్ యూనిట్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పి.వి.టి.జి. గ్రామాలలో బహులార్ధక ప్రయోజన కేంద్రాల నిర్మాణాలు చేపట్టి ఒకే దగ్గర గిరిజనులకు సేవలు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మత్స్య సంపద అభివృద్ధి దిశగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 2 కోట్ల 50 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నా మని తెలిపారు. తిర్యాణి మండలం ఆస్పిరేషనల్ బ్లాక్‌గా గుర్తించడం ద్వారా పి.వి.టి.జి. గ్రామాలలో రహదారులు, త్రాగునీరు, వైద్య సేవలు బహుళార్థక ప్రయోజన కేంద్రాల నిర్మాణాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బేటి బచావో - భేటీ పడావో క్రింద బాలికల విద్య, రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని, పిల్లలను చదివించాలని తల్లిదం డ్రులను కోరారు. కేంద్ర సహాయ మంత్రి చేతుల మీదుగా ఆధార్ కార్డులు, జాబ్ కార్డు లు, జనన ధ్రువీకరణ పత్రాలు, జన్ ధన్ ఖాతా పుస్తకాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

# అవార్డ్ గ్రహీతను సన్మానించిన సిఐటియు నాయకులు



**మందమర్రి, జూలై 16 (ప్రభాత సమాచారం)**

అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల జాతీయస్థాయిలో మహానంది అవార్డు అందుకున్న జర్నలిస్టు క్రాంతి కుమార్ ను సిఐటీయు నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి జాతీయ స్థాయిలో అవార్డు పొందడం పట్ల శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించి అబినందించారు. నల్ల నేల నుండి తన వార్త కథనాలతో జాతీయ స్థాయిలో అవార్డ్ అందుకోవడం అభినందనీయమన్నారు. పత్రికా రంగంలో నిబద్ధతతో పని చేస్తూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పాలకుల దృష్టికి తీసుకు రావడంలో ముందుంటారని అన్నారు. విది నిర్వహణలో ఒత్తిడీలు ఎదుర్కొన్నప్పటికీ కార్మిక వర్గం ప్రజా సమస్యల పరిష్కారంలో ఏనాడు రాజీ పడకుండా వార్త కథనాలు అందిస్తూ పాలకులకు కనువిప్పు కలిగించాడని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో తన కళానికి మరింత పదును పెట్టి ప్రజలు కార్మికులు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి, సమస్యల పరిష్కారం కోసం సమగ్ర వార్త కథనాలు అందించి పాలకుల దృష్టికి తీసుకు రావాలన్నారు.



## వానలు కురవాలని గ్రామ
# దేవతలకు అభిషేకాలు

**జైపూర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

మండలంలోని వేలాల గ్రామంలో వానలు సమృద్ధిగా కురవాలని బుధవారం పాండవుల బేరీల ప్రాంగణం నుంచి ఒగ్గు పూజారులతో పవిత్ర గోదావరి నది తీరానికి వెళ్ళి పుణ్య స్నానాలు ఆచరించి కడవలతో నీళ్ళు తీసుకొచ్చి గ్రామ దేవతలకు అభిషేకం చేశారు. గ్రామంలోని గట్టు మల్లికార్జున స్వామి క్షేత్రమైన గట్టు పైన పాండవుల కళ్యాణం నిర్వహించి గాలిపిల్లను వదిలి పెట్టారు. గొంతెమ్మ కొలిగుంట వద్ద వరదపాశం పోసి వరుణదేవున్ని వానలు కురిసి పంటలు పండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఒగ్గుపూజారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ



**ముథోల్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎస్పీ డా.జి. జానకి షర్మిల బుధవారం పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్జీలు సమర్పించేందుకు పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సంబంధిత పోలీసు అధికారులు గానీ, సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ఫిర్యాదుదారుల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్‌లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం

**బెజ్జూర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**




ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పాపన్నపేట, బెజ్జూర్, ఏటగుడా, గబ్బాయి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు నియమించాలని కేజీబీవీ ఉపాధ్యాయులకు ఎంటిఎస్ ప్రకటించి కేర్ టెకర్ లను నియమించాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు కల్పించిన సౌకర్యాలని కేజీబీవీ ఉపాద్యాలకు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగ సమస్యలకు పరిష్కారానికి పీఆర్టీయూ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుపతి, సుభాష్, మండల విద్యాధికారి సునీత, కేజీబీవీ ప్రిన్సిపాల్ అరుణ, మహిళ జిల్లా అధ్యక్షురాలు సమత, కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

# కేజీబీవీని తనిఖీ చేసిన డీఐఈవో

**బెజ్జూర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

మం డల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని బుధవారం డీఐఈవో కళ్యాణి ఆక స్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ పకారం భోజనం అందించాలని ప్రత్యేక అధికారి అరుణకు సూచించారు. ఉపాధ్యాయుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల ఆరో గ్యం పట్ల, విద్యార్థుల విద్య బోధన విషయం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.



# పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

**నిర్మల్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

పోరాటాలతోనే ఉపాధ్యాయ, విద్యారంగ సమస్య లు పరిష్కారం అవుతాయని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేందర్ అన్నారు. బుధవారం సోన్ మండలంలో నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. భూమన్న యాదవ్, జె. లక్ష్మణ్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్దులకుంట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రస్తుతం పొందుతున్న అన్ని రకాల సౌకర్యాలు, ఉద్యమాల ఫలితంగానే సాధ్యమైందని, సమస్యలపై ఎప్పటిక ప్పుడు ఎస్టీయూ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. నాణ్యమైన పీఆర్సీ, డిఏలు,పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ పదోన్నతులతో పాటు బదిలీలు చేపట్టే సాంప్రదాయాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో సంఘ నాయకులు మారెడ్డి శ్రీనివాస్, సంతోష్ కుమార్, అశోక్ కుమార్, చిన్న నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన ఆవాసాల అభివృద్ధే ధ్యేయం

## కేంద్ర సహాయ మంత్రి హర్ష మల్హోత్రా



**తిర్యాణి, జూలై 16 (ప్రభాత సమాచారం)**

ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా గిరిజన ఆవాసాల అభివృద్దే ధ్యేయంగా కేంద్రం చర్యలు తీసుకుంటోందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్షమల్హోత్రా అన్నారు. తిర్యాణి మండలం సుంగాపూర్ గ్రామంలోని శాటిలైట్ సెంటర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి జన్ మన్ పథకం కార్యక్రమానికి కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవ లక్ష్మిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజనులు సంప్రదాయ గుస్సాడీ నృత్యం ద్వారా స్వాగతం పలికారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శాటిలైట్ సెంటర్ పాఠశాల ఆవరణలో అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పీవీటీజీల సాంప్రదాయ దేవతల పటాలకు, శాటిలైట్ సెంటర్ పాఠశాల స్థల ప్రదాత టేకం భీంపటేల్ విగ్రహాలకు పూజలు చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి జన్మన్ పథకంలో భాగంగా పీవీటీజీల కొరకు ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి వెంటనే ఆధార్ కార్డులు జారీ చేయాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యత స్టాల్ పరిశీలించి ఆదివాసీ గిరిజనులకు ఆర్థిక అక్షర్యాతపై అవగాహన కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం చేపట్టే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, అటల్ బీమా యోజన, అటల్ పెన్షన్యోజన, ముద్రరుణాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ బ్యాంకు లింకేజీలపై ప్రత్యేక చర్యలుతీసుకోవాలని, ప్రధాన మంత్రి జన్మన్ కింద పీవీటీజీ గిరిజనులకు 11 రకాల వ్యాధుల పరీక్షలు నిర్వహించి వ్యాధి తీవ్రతను గుర్తించి అవసరమైన మందులు, శస్త్ర చికిత్సలు అందించాలన్నారు. పీవీటీజీ గ్రామాల్లో మొబైల్ యూనిట్ ద్వారా వైద్య సేవలు అందించం జరుగుతుందని తెలిపారు పీవీటీజీ గ్రామాలలో బహుళార్ధక ప్రయోజన కేంద్రాల నిర్మాణాలు చేపట్టి ఒకే దగ్గర గిరిజనులకు సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మత్స్య సంపద అభివృద్ధి దిశగా ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం కింద రూ.2.50 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. తిర్యాణి మండలం అస్పిరేషనల్ బ్లాక్గా గుర్తించడం ద్వారా పీవీటజీ గ్రామాలలో రహదారులు, తాగునీరు, వైద్యసేవలు, బహుళార్ధక ప్రయోజన కేంద్రాల నిర్మాణాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు .సాంప్రదాయ పద్దతి, గుస్సాడీ నృత్యం ద్వారా స్వాగతం పలికిన గుస్సాడీ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కేంద్ర సహాయ మంత్రి చేతుల మీదుగా ఆధార్, జాబ్ కార్డు, జనన ?ధ్రువీకరణ పత్రాలు, జన్ధన్ ఖాతా పుస్తకాలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమాధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషరావు, పంచాయతీ రాజ్ ఈఈ కృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## రిటైర్డ్ ఎస్ఐ గౌస్

# సేవలు ఆదర్శనీయం

**ముథోల్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

రిటైర్డ్ ఎస్ఐ గౌస్ విధి నిర్వహణలో చేపట్టిన సేవలు నేటి తరానికి ఆదర్శనీయమని జిల్లా ఎస్పి జానకి షర్మిల అన్నారు. బుధవారం భైంసా పట్టణంలోని శ్రీ బంకెట్ హాల్లో పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. 8 సంవత్సరాలుగా భైంసా పట్టణ ఎస్ఐగా విధులు నిర్వర్తించి, పోలీస్ డిపార్టుమెంట్ కు మంచి పేరు తెచ్చారన్నారు. భార్య, భర్తలను కౌన్సిలింగ్ ఇచ్చి ఎన్నో కుటుంబ గొడవలను పరిష్కరించారన్నారు. కుల మతాలకు అతీతంగా అందరితో కలిసి ఉంటూ మంచి పేరు తెచ్చుకోవడం అభినందనీయమన్నారు. బాధ్యత యుతంగా విధులు నిర్వర్తించి, వృత్తి పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి గౌస్ అని ఎఎస్పి అవినాష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన గౌస్ మాట్లాడుతూ .. 42 సంవత్సరాల పాటు విధి నిర్వహణలో సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. కార్యక్రమంలో పట్టణ సిఐ గోపినాథ్, సిఐలు నైలుతో పాటు ఎస్ఐలు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా ప్రిన్సిపల్

# కాంపల్లి శంకర్కు డాక్టరేట్ ప్రధానం



**బెల్లంపల్లి, జూలై 16 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎఫ్ఏసి, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ బుధవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా కామర్స్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి లో గల తెలంగాణ విశ్వవిద్యాలయం నిర్వహించిన రెండవ కాన్వకేషన్ కార్యక్రమంలో ఆయన ఈ ఘనత సాధించారు. 2006లో తెలంగాణ విశ్వవిద్యాలయంలో మొట్టమొదటి బ్యాచ్ లో ఎంకామ్ ఈ కామర్స్ చదివి పీజీ పట్టా అందుకున్నారు. పీహెచ్డీ రెండవ బ్యాచ్ లో కామర్స్ విభాగంలో మొట్టమొదటి ర్యాంక్ సాధించి పరిశోధన ప్రారంభించారు. నిర్ణీత కాలంలో పరిశోధన పూర్తి చేసి కామర్స్ విభాగం నుంచి డాక్టరేట్ పొందారు. దీనికి సంబంధించి కాన్వకేషన్ పట్టాను బుధవారం గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.విద్యార్థి స్థాయి నుంచే అంచెలంచెలుగా ఎదిగి. బెల్లంపల్లి ప్రాంతంలో కాంపల్లి శంకర్ డాక్టరేట్ పట్టా సాధించారు. దీని వెనక ఆయన మానవత్వం.. సేవాతత్వం.. విద్యాతత్వం దాగి ఉన్నది. అత్యున్నత డిగ్రీ వరకు బెల్లంపల్లిలోనే చదివిన ఆయన పీజీ, పీహెచ్డీ తెలంగాణ విశ్వవిద్యాలయంలో అభ్యసించారు. ఇవేకాక బీఈడీ, బీపీఈడీ, ఎంఎ ఇంగ్లీష్, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా జ్యోతిర్ వాస్తు వంటి కోర్సులు కూడా చదివారు. ఇప్పుడు తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి కామర్స్ డాక్టరేట్ పట్టాను సాక్షాత్తు గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. కాగా, 2008లో ఉట్నూరులో డిగ్రీ లెక్చరర్ గా ఉద్యోగపర్వం ప్రారంభించి 2013 నుంచి చెన్నూరులో, 2018 నుంచి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకునిగా కొనసాగుతూ 2023లో అసిస్టెంట్ ప్రొఫెసర్ అయి 2024 ఆగస్టులో ప్రిన్సిపాల్ ఎఫెఏసీ అయ్యారు.

**సరికొత్త అంశంపై పరిశోధనకు పట్టం...**

తెలంగాణ విశ్వవిద్యాలయంలో కామర్స్ పీహెచ్డీ సెలక్షన్ పరీక్షల్లో యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించి... పేద ప్రజల ఆర్థిక అవసరాల కోసం కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమంత్రి ఏర్పాటు చేసిన 'ముద్ర' అనే విషయంపై కామర్స్ లో "పర్ఫామెన్స్ ఎనాలసిస్ ఆఫ్ ముద్ర.. ఏ స్టడీ ఆన్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ టు ఎంఎస్ ఎంఇస్" అనే పరిశోధన పూర్తిచేసి ప్రొఫెసర్ మాదారపు యాదగిరి పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేశారు. ప్రొఫెసర్ గోపిశెట్టి రాంబాబు సహాయ సహకారాలు ఆయనకు అందించారు. డాక్టర్ కాంపల్లి శంకర్ ప్రస్తుతం తాను డిగ్రీ చదువుకున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకే ఫుల్ అడిషనల్ చార్జెస్ ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్నారు. ఇక విద్యా రంగంలో నిత్యం తలమునకలై ఉంటూనే వ్యక్తిగత ప్రగతి సాధించి డాక్టరేట్ పట్టాను గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ కాంపల్లి శంకర్ అందుకోవడం పట్ల బంధు మిత్రులు కళాశాల సహ ఉద్యోగులు, వర్సిటీ ప్రొఫెసర్లు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.



# చాత్రు బాధ్యతల స్వీకరణ

**మంచిర్యాల, జూలై 16 (ప్రభాత సమాచారం)**

జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా భుక్యా చాత్రు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. భుక్యా చాత్రు గతంలో కరీంనగర్ జిల్లా వ్యవసాయ శాఖ ఉప సంచాలకులుగా పని చేశారు.

## గ్రామాల్లో తాగునీటి

# సమస్య రాకుండా చూస్తాం



**కుభీర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆర్డబ్ల్యూఎస్ డీఈ అరుణ్ అన్నారు. బుధవారం కుభీర్ మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి, గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి ఇంటికి అందిస్తున్న మిషన్ భగీరథ ద్వారా తాగు నీటి సర్ఫరాను ఆయన పరిశీలించారు. గ్రామంలో తాగు నీటి సమస్య తలెత్తకుండా సిబ్బంది సహాయ శక్తులుగా పని చేయాలన్నారు. నీరు అందడం లేదని గ్రామస్తుల ద్వారా ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. స్థానిక ఎంపీడీఓ సాగర్ రెడ్డిని కలసి మండలంలో అందుతున్న తాగు నీటి సరఫరాపై చర్చించారు.

# యువకుడి ఆత్మహత్య

**వాంకిడి, జూలై 16 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఎనోలి గ్రామానికి చెందిన సోయం మారు (36) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల కాలంలో మద్యానికి బానిసైన మారు తరుచూ మద్యం సేవించి వచ్చి భార్యతో గొడవ పడేవాడు. ఈ క్రమంలోనే మంగళవారం అతీత మద్యం సేవించి ఇంటికి వచ్చిన తన కొడుకు గణేష్ను కొట్టాడు. భార్య నీల బాయి నిలదీయడంతో మనస్థాపానికి లోనై రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయిన మారు శివారులోని పంట చేనులో వెళ్లి వేపచెట్టుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# గఎమ్మెల్యే గెలుపుతో మొక్కు తీర్చుకున్న అడా గ్రామస్థులు

**ఆదిలాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

ఒకటి కాదు.. రెండు కాదు... మూడు సార్లు సైతం ఓటమి చవిచూసిన పట్టు వీడని విక్రమార్కుడిలా నాలుగో సారి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన తమ అభిమాన నేత పాయల్ శంకర్ పై తన స్వగ్రామమైన జైనథ్ మండలం అడా గ్రామస్తులు అభిమానాన్ని చాటుకున్నారు. తమ గ్రామానికి చెందిన పాయల్ శంకర్ గ్రామ సర్పంచ్గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యే గా గెలుపొందుతే శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని సామూహికంగా తలనీలాలను సమర్పిస్తామని గ్రామస్థులందరు ఎన్నికల సమయంలో మొక్కుకున్నారు. దీంతో ఇటీవల ఎమ్మెల్యేగా పాయల్ శంకర్ గెలుపొందడంతో ఆయనపై ఉన్న అభిమానం చటుకునేలా గ్రామస్తులు తిరుపతికి వెళ్లి శ్రీ వేంకటేశ్వర స్వామికి తమ తలనీలాలను సమర్పించుకుని మొక్కు తీర్చుకున్నారు. బుధవారం హైదరాబాద్లోని ఎమ్మెల్యే క్వార్టర్స్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ను కలిశారు. దీంతో గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే తన ఆనందాన్ని పంచుకున్నారు. అనంతర వారి కి అన్నదానం చేపట్టి వారందరితో ఎమ్మెల్యే కలిసి భోజనం చేశారు. తన రాజకీయ విజయంలో అడా గ్రామ ప్రజల పాత్ర ఎంతో కీలకమని, సర్పంచ్గా తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించగా గ్రామస్తులు, నియోజకవర్గ ప్రజల అండదండతో ఈ స్థాయికి ఎదగానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.



రాజకీయాల్లోనే కాకుండా ఏ ఇతర సమస్యలోనైనా తమ గ్రామస్తులు ఎల్లవేళలా అండగా నిలిచారని, ఇది తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. తన జీవితకాలం గ్రా టమస్తులకు రుణపడి ఉంటానన్నారు.




## రష్మిక రొమాంటిక్ సాంగ్!

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా వరుస సినిమాలతో బిజీగా ఉంది. ప్రస్తుతం ఆమె చేస్తున్న ప్రాజెక్టులలో 'ది గర్ల్ ఫ్రెండ్' ఒకటి. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మెయిన్ లీడ్ గా నటిస్తోంది. అయితే తాజాగా ఈ మూవీ నుంచి "నాదివే''.. సాంగ్ ప్రోమో రిలీజ్ చేశారు. హేశం అబ్దుల్ వహాబ్ కంపోజ్ చేసి పాడిన ఈ రొమాంటిక్ మెలోడీ వినసొంపుగా ఉంది. ఇందులో రష్మిక, దీక్షిత్ శెట్టి డాన్స్ మూవ్స్, కెమిస్ట్రీ ఆకట్టుకుంటున్నాయి. పూర్తి వీడియో సాంగ్ రేపు సాయంత్రం 4 గంటలకు విడుదల కానున్నట్లు ప్రకటించారు. ఈ పాట తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం అన్ని భాషల్లో రిలీజ్ అయింది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. రొమాంటిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా కథ రష్మిక ప్రేమ జీవితం, ఆమె ఎదుర్కొనే భావోద్వేగ సవాళ్ల చుట్టూ తిరుగుతుంది. ఇది కేవలం ప్రేమ కథ మాత్రమే కాదని లోతైన భావోద్వేగాలను చూపించే కథగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై విద్యా కొప్పినేడి, ధీరజ్ మొగిలినేని సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో రష్మిక జోడీగా 'దసరా' నటుడు దీక్షిత్ శెట్టి మేల్ లీడ్ గా నటిస్తున్నాడు. రావు రమేష్, రోహిణి, అనూ ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



## అందంతో అగ్గి రాజేస్తున్న విష్ణుప్రియ



యాంకర్, బిగ్ బాస్ బ్యూటీ విష్ణుప్రియకు సోషల్ మీడియాలో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తాజాగా ఈ బ్యూటీ బ్లాక్ శారీలో బోల్డ్ లుక్స్‌లో ఉన్న ఫొటోలను షేర్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. అందంతో అగ్గి రాజేసున్న బిగ్ బాస్ బ్యూటీ విష్ణుప్రియ. బోల్డ్ లుక్స్‌లో సోషల్ మీడియా హల్‌చల్. హాట్ లుక్స్‌తో అదిరిపోయిందని నెటిజన్లు కామెంట్లు. నెట్టింట వైరలవుతున్న విష్ణుప్రియ ఫొటోలు

## నాని సినిమాలో 'వేశ్యగా' కాయదు!

'డ్రాగన్' సినిమాతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది అస్సాం బ్యూటీ కాయదు లోహర్. తన గ్లామర్, నటనతో ప్రేక్షకులను ఫిదా చేసింది. ఈ సినిమా విజయంతో సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మ ఫ్యాన్ ఫాలోయింగ్ భారీగా పెరిగింది. దీంతో అటు తమిళ్, ఇటు తెలుగులో వరుస అవకాశాలతో బిజీ అయిపోయింది కాయదు. ప్రస్తుతం తెలుగులో విశ్వక్ సేన్ సరసన 'ఫంకీ' సినిమా చేస్తున్న ఈ బ్యూటీ.. మరో పాన్ ఇండియా సినిమాలో ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ ఓదెల-నాని కాంబినేషన్ లో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ డ్రామా 'పారడైస్' లో కాయదు నటిస్తున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇందులో నానికి జోడీగా వేశ్య పాత్రలో కనిపించబోతుందని టాక్. సాధారణంగా హీరోయిన్లు వేశ్య పాత్రలు చేయడానికి వెనకడుగు వేస్తారు. కానీ, పాత్ర బలంగా ఉండడంతో కాయదు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒకవేళ నిజంగానే సినిమాలో ఈ పాత్ర ప్రభావం బలంగా ఉంటే కాయదు కెరీర్ కి కీలకంగా మారుతుందని నెటిజన్లు అనుకుంటున్నారు.ఇది మాత్రమే కాదు నాని-కాయదు మధ్య బోల్డ్ సీన్స్ కాస్త ఎక్కువగానే ఉన్నట్లు టాక్. ఇదిలా ఉంటే ఇటీవలే నాని 'పారడైజ్' సెకండ్ షెడ్యూల్ షూటింగ్ లో జాయిన్ అయ్యారు. హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న ఈ షెడ్యూల్ లో నానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. 'దసరా' తర్వాత నాని-శ్రీకాంత్ ఓదెల కాంబోలో రాబోతున్న ఈమూవీపై ఫ్యాన్స్ లో అంచనాలు భారీగా ఉన్నాయి. అంతేకాదు ఇప్పటికే విడుదలైన గ్లిమ్స్ వీడియోలో మాస్ అండ్ రగ్గడ్ అవతార్ లో నాని లుక్ విపరీతమైన హైప్ క్రియేట్ చేసింది.

## బిచ్చగాడిలా ఏడిపించిన ధనుష్..



'కుబేరా' నుంచి 'నా కొడుకా' ఫుల్ వీడియో సాంగ్ విడుదల చేశారు. కొడుకు కోసం తల్లి పాడే ఈ భావోద్వేగ గీతం సంగీత ప్రియులను ఆకట్టుకునేలా ఉంది. ఇందులో 'బిచ్చగాడి'గా ధనుష్ నటన, హావభావాలు చూసేవారి హృదయాలు హత్తుకునేలా ఉన్నాయి. తల్లి చనిపోయిన తర్వాత అనాథలా మారిన హీరో జీవితంలో ఎలాంటి కష్టాలను ఎదుర్కొన్నాడు అనేది ఈ పాటలో చూపించారు. టాక్ స్టార్ దేవి మ్యూజిక్ ఈ భావోద్వేగ గీతాన్ని మరింత హైలైట్ చేసింది. నంద కిషోర్ సాహిత్యం అందించగా.. సింధూరి విశాల్ ఆలపించారు. విడుదలైన కొద్ది గంటల్లోనే ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.శేఖర్ కమ్ముల దర్శకత్వంలో నాగార్జున, ధనుష్, రష్మిక ప్రధాన పాత్రలో గత నెల విడుదలైన 'కుబేరా' బాక్స్ ఆఫీస్ వద్ద సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది. ఇతర భాషల్లో యావరేజ్ గా ఆడినా.. తెలుగులో మాత్రం సక్సెస్ ఫుల్ థియేట్రికల్ రన్ కొనసాగించింది. వారం రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. వంద కోట్ల వసూళ్లు సాధించి ధనుష్ కెరీర్ లో మరో బ్లాక్‌బస్టర్ గా నిలిచింది. వీధుల్లో నివసించే బిచ్చగాడు, బిలీనియర్ మధ్య జరిగే సంఘర్షణ నేపథ్యంలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. 'లవ్ స్టోరీ' తర్వాత 'కుబేరా' తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు దర్శకుడు శేఖర్ కమ్ముల. సక్సెస్ ఫుల్ థియేట్రికల్ రన్ తర్వాత ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. జులై 18 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫార్మ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళ్, హిందీ, మలయాళం భాషల్లో అందుబాటులో ఉంటుంది.

# యూరియా సరఫరాలో సర్కారు విఫలం

**- ప్రతి రైతుకూ ఎరువులు అందించేదాక పోరాడుతాం**
**- అవకతవలకలకు పాల్పడుతున్న డీలర్ల లైసెన్స్ రద్దు చేయాలి**
**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**



**బెజ్జూర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
యూరియా సరఫరా చేయడంలో రేవంత్ సర్కారు విఫలమైందని, రైతులు చేలు, పొలం పనులు వదిలి ఎరువుల కోసం తిరగాల్సిన దుస్థితి వచ్చిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవణ్ కుమార్ అన్నారు. బుధవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్‌లోని సహకార సంఘం వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యూరియాను రైతులకు సరఫరా చేయకుండా దళారులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. దళారులు బస్తా యూరియాను రూ.400-500 వరకు విక్రయించి దోపిడీ చేస్తున్నారని, ఇలాంటి వారిపై పీడీయాక్టుపై నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సల్లుగుపల్లిలో ఉన్న డీసీఎంఎస్‌కు వచ్చిన యూరియా లారీ లోడ్‌ను మర్తిడి గ్రామంలోని బడా నాయకుడి ఇంటి ముందు ఎలా పంచుతారని అధికారులను ప్రశ్నించారు. వెంటనే డీసీఎంఎస్ డీలర్ లైసెన్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి 50 సార్లు ఢిల్లీకి వెళ్లి, 50 యూరియా బస్తాలను కూడా తీసుకరాలేదని ఎద్దేవా చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే హరీశ్ బాబు ఎరువుల సమస్యను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. పాపన్ పేట, తలాయి, తిక్కపల్లి తదితర గ్రామాల్లో వరదలతో ముంపునకు గురై పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బారయ్య, నాయకులు ఖాజామోహినుద్దీన్, ఫసీ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.





## పదవీ విరమణ పొందిన హోంగార్డుకు సన్మానం

**ఆదిలాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
పోలీసు ముఖ్య కార్యాలయంలో హెూంగార్డు విష్ణుకాంత్ పదవీ విరమణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెూంగార్డ్ కుటుంబ సభ్యుల సమక్షంలో హెూంగార్డు చేసిన సేవలను కొనియాడి సన్మానించారు. హెూంగార్డుల సేవలు పోలీసు యంత్రాంగంలో ముఖ్యమైనవని, అన్ని విధులలో సిబ్బందికి దాదాపు సరి సమానంగా విధులను నిర్వర్తిస్తుంటారని తెలిపారు. అందులో భాగంగానే 1984లో ఉద్యోగంలోకి చేరిన హెూంగార్డు జి.విష్ణుకాంత్ అన్ని ఆపత్కాల సమయాలలో జిల్లా పోలీసులకు అండగా ఉంటూ, సంఘ విద్రోహశక్తుల సమాచారం చేపట్టడంలో కీలక విధులను నిర్వర్తించాలని తనని అభినందించారు. జిల్లా పోలీసు యంత్రాంగం కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, వామన్, హెూంగార్డ్ కార్యాలయ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, సిబ్బంది సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ‘స్థానిక’ ఆశావాహుల్లో రిజర్వేషన్ దడ

**ముథోల్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ వెలువడనున్న తరుణంలో ఆశవాహులకు రిజర్వేషన్ టెన్షన్ మొదలైంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఆర్డినెన్స్ జారీ చేయనున్న తరుణంలో ఆశవాహుల్లో టెన్షన్ మొదలైంది. రిజర్వేషన్ పై కోర్టుకెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా తమ పార్టీ నుండి బీసీలకు 42 శాతం కల్పిస్తామని ప్రకటించడంతో ఎన్నికలు వస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. కాంగ్రెస్ మార్క్ నిరూపించుకుందేకు ఈ సారి రిజర్వేషన్‌లు మారనున్నాయి. ముథోల్ నియోజకవర్గంలో 7 జడ్పీటీసీ స్థానాలు ఉండగా గత ఎన్నికల్లో కుభీర్‌కు ఎస్టీ రిజర్వ్ కాగా, తానూర్ కు బిసి మహిళ, ముథోల్ కు జనరల్ మహిళా, భైంసా కు బిసి జనరల్, బాసరకు ఎస్సీ జనరల్, కుంటాలకు జనరల్ మహిళా స్థానాలు దక్కాయి. ఈ సారి బిసిలకు ఒక సీటు పెరిగే ఆస్కారం ఉన్నట్లు రాజకీయల్లో చర్చ జరుగుతుంది. మండలాల వారిగా రిజర్వేషన్ లు మారుతాయని జనరల్, బీసీ స్థానాలకు అన్ని చోట్ల డిమాండ్ పెరగనుంది. ఇప్పటి నుండి ఆశవహులు తమకు టికెట్ దక్కించుకునేందుకు పార్టీ ల వారీగా నాయకులు ఎవరికి వారే తమకు మద్దత్తు ఇవ్వాలని ప్రయత్నాలు ప్రారంభించారు. ముథోల్ నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే రామరావ్ పటేల్ ఉండడంతో జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు ఎక్కువ పోటీ నెలకొంది. ఒక్కో మండలం నుంచి నలుగురు, ఐదుగురు పోటి పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉండడం మాజీ ఎమ్మెల్యేలు నారాయణ్ రావ్ పటేల్, విఠల్ రెడ్డి, వేణుగోపాలచారిలు ఒకే పార్టీలో ఉండడంతో ఆ పార్టీలో ఆశవహులు పెరిగారు. ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత తమకు కలిసి వస్తుందని బీఆర్ఎస్ పార్టీ భావిస్తుంది.. ఎంపీటీసీలతో కలిసి జడ్పీటీసీ ఎన్నికలు ఉండడంతో ఇక ఈజీగా గెలువ వచ్చని జడ్పీటీసీ ఆశవహులు ఎక్కువ మొత్తంలో పుట్టుకోస్తున్నారు. పోటీ చేయడానికి రెడీగా ఉన్నప్పటికీ రిజర్వేషన్ ప్రక్రియ కలిసి వస్తుందో రాదోనని నాయకుల్లో టెన్షన్ మొదలయింది.

## నిరుపేద వ్యక్తికి ఆర్థిక సాయం అందజేత

**మందమర్రి, జూలై 16 (ప్రభాత సమాచారం)**
నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తికి ఆరోగ్యకరచుల కోసం యూత్ ఫర్ సొసైటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులుబుదవారం సంయుక్తంగా ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని 3వ జోన్ రామాలయం గుడి పక్కన నివాసముండే శ్రీనివాస్ నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి వృత్తి రీత్యా టైలర్ పని చేస్తూ జీవిస్తున్నాడు. నిరుపేద కుటుంబం కావడం దీనికి తోడు ఇటీవల కుడి చెయ్యి కుడికాలు పక్షవాతం రావడంతో పూర్తిగా మంచానికి పరిమితమై లేవ లేని పరిస్థితిలో ఉన్నాడు.



విషయం తెలుసుకున్న యూత్ ఫర్ సొసైటీ సంస్థ సభ్యులు స్పందించి రూ.55,000 పట్టణ కాంగ్రెస్ నాయకులు రూ. 5,000 కలిపి బాధితునికి 10,000 సాయం అందజేశారు.

## సికిల్ సెల్ అనీమియాపై అవగాహన ఉండాలి

**హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్**

**లక్షెట్టిపేట, జూలై 16 (ప్రభాత సమాచారం)**
సికిల్ సెల్ అనీమియాపై గిరిజనులు అవగాహన కలిగి ఉండాలని హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సికిల్ సెల్ అనీమియాపై ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్ లు ఫెసిలిటేటర్లుగా హాజరై విద్యార్థులకు సికిల్ సెల్ అనీమియా రుగ్మత గురించి వివరించారు. అన్ని గిరిజన పాఠశాలల్లో సికిల్ సెల్ అనీమియా నిర్ధారణ కోసం రక్త పరీక్షల శిబి రాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు పేట వైద్యాధికారి సతీష్, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మల్లారెడ్డి, ఏఎన్ఎంలు సుజాత, సుమిత్ర, హెల్త్ అసిస్టెంట్ గఫూర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్‌లో నకిలీ ప్రభుత్వ ఉత్తర్వుల గుట్టురట్టు

**- నలుగురిపై కేసు ఇద్దరు అరెస్ట్ - అక్రమంగా హౌస్ నెంబర్‌ల సృష్టి**
**- కేసు వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ డీఎస్పీ**



**ఆదిలాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, నకిలీ చలాన్లు సృష్టించి ప్రభుత్వ యంత్రాంగాన్ని మోసం చేసిన నిందితులు అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. నకిలీ పత్రాల సృష్టిలో నలుగురిపై కేసు నమోదు చేసి, ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. బుధవారం వన్ టౌన్ పీఎస్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలు వెల్లడించారు. శాంతినగర్ కు చెందిన ఫిర్యాదుదారు కౌటివార్ సుశీల్ (63) తాను ఎదుర్కొంటున్న ఆస్తి సంబంధిత మోసాలపై ఫిర్యాదు దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. రంగినేని సూర్యప్రకాశ్ అనే వ్యక్తి తన కుమారుడు రంగినేని శ్రీనివాస్, కుమార్తె రంగినేని స్వేత, అల్లుడు అముల్ జలగంతో కలిసి ప్రభుత్వ రోడ్డును అక్రమంగా అక్రమించి కబ్జా చేసిన ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అముల్ జలగం తప్పుడు దారిలో రోడ్డును కబ్జా చేసి, మున్సిపల్ ద్వారా అసెస్మెంట్ తీసుకొని, డోర్ నెం. 1-1-54/5/1/A/1 శాంతినగర్‌లోని ఓపెన్ ప్లాట్‌కు సంపాదించి, దానికి పన్నులు చెల్లించినట్టుగా రసీదులు చూపిస్తూ.. చెల్లింపుల ఆధారంగా దాన్ని తన భార్య రంగినేని స్వేతకు గిఫ్ట్ డీడ్ (2487/2016) నమోదు చేసినట్లు దీనిని రంగినేని సూర్యప్రకాశ్, ఎన్.బీ. శ్రీకాంత్ అటెస్టు చేశారని వెల్లడించారు. ఈ ఆధారంగా మున్సిపల్ కౌన్సిల్ వారు ఆ స్థలాన్ని రంగినేని స్వేత పేరు మీద మ్యూటేషన్ చేసి, ఆదిలాబాద్ అర్బన్ రెవెన్యూ కార్యాలయంలో దానిని దాదాపు 22,900/- రూపాయలను చాలన్ చెల్లించినట్లు నకిలీ చాలన్ పత్రాలు సృష్టించారు. ఈ పత్రాలు తహసీల్దార్ ఇచ్చినట్ల గా 10.11.2017న పట్టా (నెం.C/1246/104) నకిలీ క్రమబద్ధీకరణ ఉత్తర్వులను సృష్టించినట్లు పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ రోడ్డుకు చెందినదిగా పేర్కొంటూ.. తమ పరిశ్రమకు సమీపంగా ఉన్న ఈ రోడ్డును అక్రమించటం వలన తాము, తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని ఫిర్యాదుదారు తెలిపి నట్లు పేర్కొన్నారు. రంగినేని శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు కావాలనే రోడ్డును కబ్జా చేసి నకిలీ చలాన్లను సృష్టించి మున్సిపాలిటీ ద్వారా అక్రమంగా హౌస్ నెంబర్, నకిలీ క్రమబద్ధీకరణ ఉత్తర్వులను సృష్టించినట్లు తీసుకొని కుటుంబ సభ్యులపై రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. ఎలాంటి చాలన్ రుసుములు చెల్లించలేదు, చాలన్ నెంబర్ నకిలిదే.. రెవెన్యూ అధికారులు క్రమబద్ధీకరణ ఉత్తర్వులు నకిలీవి అని తేలిందని రెవెన్యూ అధికారులు నకిలీవి అని నిర్ధారించినట్లు పేర్కొన్నారు. రంగినేని సూర్యప్రకాశ్, రంగినేని శ్రీనివాస్, రంగినేని స్వేత, అముల్ జలగం కలసి నకిలీ పత్రాలు సృష్టించి రోడ్డును ఆక్రమించేందుకు కుట్ర పన్నారని తెలిపారు. వీరిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరడంతో విచారణ జరిపి, నలుగురిపై కేసు నమోదు చేశారు. ఇద్దరిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించగా 14 రోజుల జ్యూడిషియల్ కస్టడీ విధిం చినట్లు తెలిపారు. సమావేశంలో వన్ టౌన్ సీఐ బి సునీల్ కుమార్, రూరల్ సీఐ కె ఫణిదర్ పాల్గొన్నారు.



# 23న లోకల్ కోడ్!

- ఎట్టకేలకు స్థానిక పోరుకు సర్కారు తొలి అడుగు..
- ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోండి
- కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఆదేశాలు
- ఎంపీపీ, జెడ్పీ స్థానాలు విడుదల చేసిన ప్రభుత్వం
- పోలింగ్ సిబ్బంది వివరాలు పరిశీలించాలని ఆదేశం
- గ్రామాల్లో సందడి ■ ఆశావహుల్లో ఆనందం
- పెరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు
- స్థానిక ఎన్నికలపై కీలక అప్డేట్..

**హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ మేరకు తాజాగా జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకోవాలంటూ సూచించింది. పోలింగ్ సిబ్బంది వివరాలను మరోసారి పరిశీలించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. దీంతో ఈనెల 23న స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ రానున్నట్లు ప్రచారం సాగుతోంది. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు అధికారులకు అవసరమైన సూచనలు కూడా చేసింది. ఎంపీటీసీ ఎన్నికల తర్వాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీసీ రిజర్వేషన్లు కీలక అంశంగా మారాయి. తెలంగాణ కేబినెట్ ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన ఆర్డినెన్స్ ప్రస్తుతం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. 2018 పంచాయతీరాజ్ చట్టం రాష్ట్ర పరిధిలోనిదే కావడంతో గవర్నర్ దగ్గర ఆలస్యం జరగదని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. గవర్నర్ ఆమోదంతో ఆర్డినెన్స్ రాగానే రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయనుంది.**

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందడి మొదలైంది. గత సంవత్సర కాలంగా గ్రామాల్లో సర్పంచులు లేకపోవడంతో, ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామాల పాలన కొనసాగుతోంది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో కదలిక వచ్చింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీసీ రిజర్వేషన్లు కీలక అంశంగా మారింది. తెలంగాణ కేబినెట్ ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు రూపొందించిన ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపించింది. ఈ ఆర్డినెన్స్ ద్వారా ఎటువంటి న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా చూస్తోంది. అందులో భాగంగా చట్టంలోని సెక్షన్ 285 (ఏ)లోని 50 శాతం సీలింగ్ అనే పదాన్ని తొలగించడంతోపాటు, ఇతర సెక్షన్లలోనూ పలు సవరణలు చేయనుంది. ఈ విషయాన్నే పేర్కొంటూ గవర్నర్‌కు ఫైల్‌ను పంపింది.రాష్ట్రంలో రిజర్వేషన్లను పెంచాల్సిన ఆవశ్యకతతో పాటు.. కులగణన వివరాలను కూడా గవర్నర్‌కు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించినట్టు తెలిసింది. 2018 పంచాయతీరాజ్ చట్టం రాష్ట్ర పరిధిలోనిదే కావడంతో గవర్నర్ దగ్గర ఆలస్యం జరగదని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

## ఉత్సాహంలో అధికార పార్టీ..

స్థానిక ఎన్నికల సమరంపై కాంగ్రెస్ పార్టీలో ఉత్సాహం నెలకొంది. బీసీ రిజర్వేషన్లు తమను గట్టెక్కిస్తాయని భావిస్తున్నారు. గ్రామస్థాయిలో బీసీ నేతలంతా ఇప్పుడు కాంగ్రెస్ జెండా పట్టుకుని ఊరేగుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన ఉత్సాహంతో ఉన్న కాంగ్రెస్ కేడర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు సమాయత్తం అవుతున్నారు. బీసీలకు రిజర్వేషన్లతో పాటు రైతులకు రుణమాఫీ, రైతు భరోసా వంటి కార్యక్రమాలను కూడా కాంగ్రెస్ ఇప్పటికే ప్రచారం చేసుకుంటోంది. కేడర్ ఉత్సాహంగా ఉంది.

## బెడిసి కొట్టిన కవిత ప్లాన్..

బీసీ రిజర్వేసన్లు, స్థానిక ఎన్నికల చుట్టూ ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేంద్రీకృతమైంది. ఈ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ రెండాకులు ఎక్కువే చదివింది. రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని కులగణన చేపట్టడంతో పాటు బీసీ రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ ప్రతిపాదించింది. బీసీల ఉద్యమాన్ని నెత్తికెత్తుకునే క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. పదేళ్ల అధికారంలో ఉండగా ఏనాడు బీసీల గురించి మాట్లాడని బీఆర్ఎస్ నేతలు గద్దె దిగగానే బీసీ నినాదం ఎత్తుకోవడం కేవలం రాజకీయ ఎత్తుగడగానే ప్రజలు భావిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల పేటెంట్ కాంగ్రెస్ దక్కించుకుంది. దీనినే ప్రధాన ఎజెండాగా చేసుకుని అడుగులు వేస్తోంది. విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతోంది.

## హై కోర్టు ఆదేశం..

కాగా, తెలంగాణ హైకోర్టు కూడా ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు నెలల్లోపు నిర్వహించాలని ఆదేశించింది. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను 30 రోజుల్లో పూర్తి చేసి, ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి సహకరించాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ప్రభుత్వం సమ్మతి తెలిపిన తర్వాత 60 రోజుల్లోపు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు పూర్తి చేసి, ఫలితాలు ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

## కలెక్టర్లకు ఆదేశం..

కోర్టు ఆదేశాల నేపథ్యంలో ఎన్నికల సంఘం తమ కసరత్తును ముమ్మరం చేసింది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది డేటాను సిద్ధం చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. ఫిబ్రవరి నెలలో నమోదైన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది వివరాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఈసీ సూచించింది. అలాగే, రాష్ట్రంలోని జిల్లా, రెవెన్యూ, డివిజన్, మండలం, పంచాయతీలతో పాటు వార్డుల సంఖ్య ఆధారంగా పూర్తి వివరాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్లను ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ తాజా ఆదేశాలతో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు అధికారులకు అవసరమైన సూచనలు కూడా చేసింది. ఎంపీటీసీ ఎన్నికల తర్వాతే సర్పంచ్ ఎన్నికలు ఉంటాయన్న ప్రచారం సాగుతోంది.

## స్థానాల్లో మార్పులు..

రాష్ట్ర వ్యాప్తంగా 71 గ్రామ పంచాయతీలు జీహెచ్ఎంసీ, జీడబ్ల్యూఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కలవడంతో భారీగా మార్పులు జరుగనున్నాయి. 2019 ఎన్నికల్లో 5,817 ఎంపీటీసీలు ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య 5,773కు తగ్గింది. గతంకంటే 44 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. అదే విధంగా ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు గతంలో 539 ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య 566కు పెరిగింది. గతంలో గ్రామ పంచాయతీలు 12,769 ఉండగా వాటి సంఖ్య 12,777కు పెరిగింది. అయితే వార్డు సంఖ్య మాత్రం గతంలో1,13,136 ఉంటే ప్రస్తుతం 1,12,700 ఉన్నాయి.



# ఘనంగా కార్మెల్ డే వేడుకలు

**మంచిర్యాల, జూలై 16 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల పట్టణంలోని కార్మెల్ హై స్కూల్‌లో బుధవారం కార్మెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రెవఫాధర్ డేనియల్, మదర్ మరియా ఆగస్టిన్‌లు హాజరై కేకు కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ వేడుకలలో కర్నూల్ హై స్కూల్ స్టేట్ బోర్డు ప్రిన్సిపాల్ సిస్టర్ సారూప్య, సీబీఎస్ఈ బోర్డు ప్రిన్సిపాల్ సిస్టర్ రినెట్, కాన్వెంట్ సిస్టర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థలాన్ని కాపాడాలి

**కుభీర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా చూడలని మండల విద్య అధికారి విజయ్ కుమార్‌కు బుధవారం దొడర్నా గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ .. ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానాన్ని కొందరు అక్రమంగా ఇంటి స్థలాలు కేటాయించి విక్ర యిస్తున్నారని అన్నారు. ఇందుకు ఎంఈఓ సానుకూ లంగా స్పందించి పాఠశాలను సందర్శిస్తానని గ్రామస్తులకు తెలిపారు.



# టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ఏర్పాటును విరమించుకోవాలి

**ఉట్నూర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**

కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ఏర్పాటును ప్రభుత్వం విరమిం చుకోవడంతో పాటుగా జీఓ 49 రద్దు చేయాలని ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కో కన్వీనర్ బండారు రవి కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఉట్నూర్ లోని హే చ్ కేజీఎన్ పంక్షన్ హాల్ లో జరిగిన ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ ఉన్నందున గ్రామసభలు నిర్వహించకుండా ప్రజాభిప్రాయ సేకరణ తీసుకో కుండా, పేసా చట్టం అమలు చేయకుండా కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ఏర్పాటు కు ప్రభుత్వం జీఓ 49ను తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. అటవీ శాఖ ఇప్పటికే ఆదివాసీ గ్రామాలకు ఐటీడీఏ ద్వారా మంజూరైనా బోర్లు, త్రిఫెస్ కరెంట్, రహదారులను గ్రామాలలో వేయనీయకుండా అడ్డుపడుతున్నారాని ఆరోపించారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను సైతం కట్టకుండా అడ్డుకుంటున్నన్నారని తెలిపారు. ఇ ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు భూపాల్, రవీం దర్, పైళ్ల ఆశయ్య దర్శనాల మల్లేష్, కుశన్న రాజన్న, పూసం సచిన్, ఎర్మ పున్నం, తొడసం శంబు, అన్నమొల్ల కిరణ్, బొజ్జ ఆశన్న, కోట శ్రీనివాస్ అశోక్, ఆత్రం తనుష్ తదితరులు పాల్గొన్నారు.

# కమిటీల పేరుతో కాలం వెళ్లదీస్తున్న సంఘాలు



**మందమర్రి, జూలై 16 (ప్రభాత సమాచారం)**

సింగరేణిలో గెలిచిన సంఘాలు స్ట్రక్చర్ సమావేశాలలో మాట్లాడుతున్నామని చెబుతూ, కాలపరిమితి లేని కమిటీల పేరు చెప్పి, కాలం గడుపుతున్నారే తప్ప సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజా రెడ్డి విమర్శించారు. బుధవారం ఏరియాలోని కాసీపేట 2 గనిపై యూనియన్ ఆధ్వర్యంలో ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత కొంత కాలంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సమస్యలపై కల్పిస్తున్న అవగాహనను గమనించిన గని కార్మికులు యూనియన్ నాయకుడు సురేష్ ఆధ్వర్యంలో యూనియన్‌లో చేరగా వారికి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి యూనియన్ కండువాలు కప్పి, యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఇప్పటికే క్యాడర్ స్కీముల కమిటీ పేరుతో ఆరు నెలలు గడిపారని, మారుపేరుల సమస్యపై గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో కమిటీ అని చెప్పి ప్రభుత్వం చేతుల్లో ఉందని చేతులెత్తేసారని, ఇక కార్మికులందరూ ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న సొంతింటి కల కమిటీ ఊసే ఎత్తడం లేదని పైగా యాజమాన్యం ఎంతో ఖర్చు పెట్టి కొత్త క్వార్టర్‌లు కడుతున్నామంటే వ్యతిరేకించకుండా, చూస్తూ ఉండిపోవడం ఏ విధంగా సరైనదని, దానికి బదులు ఎవరి క్వార్టర్ వారికే ఇస్తే యాజమాన్యంపై ఎలాంటి భారం పడకుండా సొంతింటి కల నెరవేరుతుందని తెలిపారు. పెర్క్ పై ఆదాయపన్ను మాఫీలో అధికారులకు లేని అడ్డంకి కార్మికులకు ఎందుకు వస్తుందో స్ట్రక్చరల్ సమావేశాల్లో ప్రశ్నించకుండా కాల పరిమితి లేని కమిటీకి ఒప్పుకున్న ఘనత ఏఐటియుసి గుర్తింపు సంఘానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే లాభాలు ప్రకటించాల్సిన యాజమాన్యం ప్రకటించకుండా ఆలస్యం చేయడం సరికాదని, ఈ నెలలో లాభాలు ప్రకటించి, కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో నిర్వహించిన ఎన్నికలకు రెండు సంవత్సరాల కాలపరిమితి గడువు ముగియ వస్తున్నందున వెంటనే గెలిచిన సంఘం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ప్రాతినిధ్య సంఘం పదేపదే వినతి పత్రాలు ఇస్తూ, శాలువాలు, బొకేలకే పరిమితమయ్యారని, మరోవైపు బిజెపి ప్రభుత్వం తెస్తున్న పని గంటల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సమ్మెకు మద్దతు తెలిపిన ఐఎన్టియుసి అసంఘటిత రంగంలో పని గంటల పెంపుకై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన జీవోపై కనీస వేతనాల చైర్మన్ స్పందించి, తన వైఖరి తెలియజేయాలన్నారు. కార్మిక సమస్యలపై అనునిత్యం అవగాహన కల్పించడానికి తరగతులు నిర్వహిస్తూ, ముందుకు పోతున్నామని, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో కార్మికులందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. నిజాయితీగా పనిచేసే యూనియన్ లో ఉండి, సమస్యలపై అటు యాజమాన్యం, ప్రభుత్వాలతో పోరాటాలు చేసేలా సన్నద్ధం కావాలని కోరారు.

# కూల్చివేతలతో నిధులు దుర్వినియోగం

**మంచిర్యాల, జూలై 16 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల నగరపాలక సంస్థ పరిధిలో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రస్తుత ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు కూల్చివేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే నడపెల్లి దివాకర్ రావు నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె సత్యం, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అంకం నరేశ్ మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన వాటిని కూల్చడం వల్ల ప్రజాధనం వృథా అవుతుందన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణంతో పాటు, ఐబీలో నిర్మించిన గెస్ట్ హౌస్, జిల్లా కేంద్రంలోని జంక్షన్ల కూల్చివేతతో దాదాపు రూ.15 కోట్ల ప్రజాధనం వృథా అయ్యిందన్నారు. ఈ ఏడాది జనవరి 3న జరిగిన పురపాలక సమావేశంలో స్వయంగా ఎమ్మెల్యే పాల్గొని, జంక్షన్లు పెద్దగా ఉండడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి వెడల్పు తగ్గిస్తామని చెప్పి, అందుకు అనుగుణంగా తీర్మానం కూడా చేశారన్నారు. కానీ ప్రస్తుతం ఆయా జంక్షన్లను పూర్తిగా లేకుండా తొలగించడంలో మతలబేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయా జంక్షన్లను నిర్మించేందుకు అప్పటి అధికారులకు లేని అభ్యంతరం, వాటిని తొలగించేందుకు ఎందుకు వచ్చిందో అధికారులకే తెలియాలని, సరైన అనుమతులు లేకుండానే ఎమ్మెల్యే చెప్పిందే తడవుగా రూల్స్కు విరుద్ధంగా కూల్చి వేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను, ప్రజల సొమ్మును కాపాడాల్సిన అధికారులే రాజకీయ ఒత్తిళ్లకు తలవంచి, కూల్చివేతలకు సహకరిస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారికి బుద్ధి చెబుతారన్నారు.



## వీడిన హిజ్రా హత్యకేసు మిస్టరీ

**ఉట్నూర్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
ఉట్నూర్ పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని ఇంద్రవెల్లిలో ఇటీవల జరిగిన హిజ్రా హత్య కేసు మిస్టరీ వీడింది. బుధవారం రాత్రి ఉట్నూర్ పోలీసు సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ కాజల్ సింగ్ వివరాలు వెల్లడించారు. జాదవ్ అర్జున్, ఆయు (అరుణ) నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకోమని ఆయు వెంటపడుతుండడంతో కాలయాపన చేస్తూ వస్తున్నాడు. ఈనెల 8న పథకం ప్రకారం ఆయును అడవిలోకి తీసుకెళ్లాడు. ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. మత్తులో ఉన్న ఆయు తలపై కొట్టి చెట్టుకు ఉరివేసి ఆత్మహత్య చేసుకున్నట్లు నమ్మించాడు. మృతిపై గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేయడంతో ఉట్నూర్ సీఐ మడావి ప్రసాద్ ఆధ్వర్యంలో ఇచ్చోడకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ అర్జున్ను అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్కు తరలిస్తున్నామని ఏఎస్పీ వివరించారు. సమావేశంలో సీఐ మడావి ప్రసాద్, ఎస్సైలు సాయన్న, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## వింత వ్యాధితో మేకలు మృతి



**ముథోల్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఇలేగాంలో కదం దత్తురాంకు చెందిన 17 మేకలు వింత వ్యాధి సోకి మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. మంగళవారం ఉదయం మేకలను మేత కోసం గ్రామ శివారులోని అడవికి తీసుకెళ్లాడు. మేత మేస్తుండగానే ఒక్కొక్కటిగా సాయంత్రం వరకు అడవిలోనే ఏడు మేకలు మృతి చెందాయి. దీంతో ఏంచేయాలో తెలియక మిగిలిన మేకలను తోలుకుని ఇంటికి వచ్చి పాకలో తోలాడు. బుధవారం ఉదయం చూసేసరికి మరో 10 మేకలు చనిపోయి ఉన్నాయి. సుమారు రూ.2లక్షల వరకు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

## విష జ్వరంతో చిన్నారి మృతి

**కౌటాల, జూలై 16 (ప్రభాత సమాచారం)**



కౌటాల మండలం ముత్తంపేటకు చెందిన నాగేశ్వర్, జయ దంపతులకు కుమార్తె మన్విత(7), కుమారుడు ఉన్నాడు. నాగేశ్వర్ వ్యవసాయ కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మన్విత స్థానిక ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. మంగళవారం పాఠశాలకు వెళ్లిన బాలికకు జ్వరం రావడంతో ఉపాధ్యాయులు ఇంటికి పంపించారు. రాత్రి తల్లి స్థానిక ఆశవర్కర్ వద్ద పారాసిటమాల్ మాత్రలు అడిగి వేశారు. జ్వరం తగ్గకపోవడంతో బుధవారం కౌటాల పీహెచ్సీకి తీసుకెళ్లగా సిబ్బంది మందులు ఇచ్చి ఇంటికి పంపించారు. బుధవారం సాయంత్రం ఇంటి వద్ద బట్టల్లోనే మూత్రం పోసుకుని కిందపడిపోయింది. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందింది. చిన్నారి మృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి



**నేరడిగొండ, జూలై 16 (ప్రభాత సమాచారం)**
కుంటాల బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న ఓ విద్యార్థిని హైదరాబాద్లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మామడ మండలంలోని వాస్తాపూర్కు చెందిన ఆత్రం త్రివేణి (15) ఈనెల 11న శుక్రవారం వాంతులు చేసుకోవడంతో అప్రమత్తమైన పాఠశాల సిబ్బంది నిర్మల్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం శనివారం హైదరాబాద్ లోని నిమ్స్కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. సదరు విద్యార్థిని నెలక్రితం గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమానికి వెళ్లిన సమయంలో గాలిదుమారం వీచింది. దీంతో టెంటు కర్ర ఆమె తలపై పడడంతో గాయాలుకాగా స్థానిక ఆర్ఎంపీ వద్ద చికిత్స చేయించారు. అనంతరం పాఠశాల పునఃప్రారంభం తర్వాత ఈ సంఘటన చోటు చేసుకుంది.

## మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నమస్తే డే

**నిర్మల్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ మున్సిపాలిటీలో బుధవారం నమస్తే డే కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ అధికారులు నిర్వహించారు వివిధ వార్డులో ప్రజలకు ప్రతి రోజు నిర్మల్ పురపాలక సంభాగంగా పారిశుద్ధ కార్మికులకు పీపీఈ గురించి అవగాహన కల్పించడంతో పాటు సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ కూడా వీటి గురించి అవగాహన కల్పించి వారికి పీపీఈ కిట్స్ అందజేయడం జరిగింది. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ వారి విధులు నిర్వహిస్తున్నప్పుడు పీపీఈ కిట్స్ ధరించాలన్నారు.



## గోరింటాకు పండుగ

**నిర్మల్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆషాఢ మాస సందర్భంగా "గోరింటాకు పండుగ" ఉత్సవాలను ఘనంగా బుధవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ ఉపాధ్యాయులు, విద్యార్థులకు గోరింటాకు పెట్టి అందరిలో నూతన ఉత్సాహన్ని నింపారు. ఈ సందర్భంగా ఆమె గోరింటాకు ప్రాముఖ్యతను వివరిస్తూ ఇది వర్షాకాలంలో వచ్చే చర్మవ్యాధుల నుంచి కాపాడుతుందని, స్త్రీలకు అలంకరణలో ఇది ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

## షీ టీమ్ అవగాహన కార్యక్రమం

**ఆసిఫాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సెంట్ మేరీ స్కూల్లో బుధవారం షీ టీమ్ సభ్యులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల భద్రత, ఈవ్ టీజింగ్, బాల్యవివాహాలు, సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, మహిళలు ఎవరైనా వేధింపులకు గురైతే షీ టీమ్ నంబర్లు 8712670564, 8712670565 లేదా 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. షీ టీమ్ సభ్యులు రమాదేవి, శ్రీలత, స్వప్న పాల్గొన్నారు.



### మున్సిపల్ కార్మికులకు
## కనీస వేతనం చెల్లించాలి

**ఆదిలాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలను అందించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం ఆదిలాబాద్ లోని కార్యాలయంలో మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై చర్చించి, పరిష్కరించేందుకు ఉద్యమ కార్యచరణ రూపొందించాలని తీర్మానాలు చేశారు. నాయకులు సిర్ర దేవేందర్, రాజు, కాంతారావు ఉన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ

**బోథ్, జూలై 16 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొచ్చెర ఎక్స్ రోడ్ వద్ద బుధవారం ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్,ఆశ్రమ, కేజీబీవీ, మోడల్ హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు 100 ట్యాబ్లు, మహిళలకు 267 కుట్టు మిషన్లు ఓఎన్జిసి ద్వారా అందిస్తున్న కుట్టు మిషన్లను అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా సాంకేతిక విద్యను నేర్పించుటకు ప్రధాని నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి రాజు, పిఎసిఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, మండల విద్యాధికారి మహమ్మద్ హుస్సేన్, బిజెపి మండల అధ్యక్షుడు బోరె రవీందర్, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



# ఊబకాయంతో యమా డేంజర్

## భవిష్యత్ ప్రమాద ఘంటికలు

ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్

ఊబకాయం : ప్రస్తుతం అతిపెద్ద సమస్యగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఊబకాయుల సంఖ్య పెరుగుతోంది. దీంతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అయితే ఇందుకు వైద్యులు అనేక కారణాలు చెబుతున్నారు. భారత దేశంలో 2050 నాటికి భారతదేశంలో అధిక బరువుగల వారి సంఖ్య ఏకంగా 45 కోట్లకు చేరే అవకాశం ఉంది. ఈ సమస్య 15%-%24 ఏళ్ల యువతలోనూ, 5%-%14 ఏళ్ల పిల్లల్లోనూ వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం చైనా, అమెరికా తర్వాత భారత్ ఊబకాయ సమస్యలో మూడో స్థానంలో ఉంది. 2021 గణాంకాల ప్రకారం దేశంలో 17.6 కోట్ల మంది అధిక బరువుతో ఉన్నారు. రాబోయే కొన్నేళ్లలో అమెరికాను అధిగమించి, ప్రపంచంలో ఊబకాయుల సంఖ్యలో భారత్ రెండో స్థానంలో నిలిచే అవకాశం ఉందని లాన్సెట్ జర్నల్ తెలిపింది.

**తెలుగు రాష్ట్రాల్లోలనూ..**
తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సమస్య వేగంగా విస్తరిస్తోంది. హైదరాబాద్ (Hyderabad)లోని ఐటీ ఉద్యోగుల్లో ఎక్కువ మంది స్థూలకాయంతో బాధపడుతున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితి మన దగ్గర ప్రమాద సంకేతాలు మోగిస్తోందని అర్థం చేసుకోవాలి. జీవన శైలి, వ్యాయామం లేకపోవడం, వేళాపాల లేకుండా తినడం వంటి కారణాలు ఊబకాయానికి కారణం అంటున్నారు.

**ఆహారంలో జాగ్రత్తలు - మైండ్ఫుల్ ఈటింగ్ కీలకం**
నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఊబకాయానికి ప్రధాన పరిష్కారం 'మైండ్ఫుల్ ఈటింగ్'. దీని కోసం కొన్ని సూత్రాలు పాటించాలి. ఆకలి వేసినప్పుడు మాత్రమే తినాలి. సమయం అయిందని అనవసరంగా ఆహారం తీసుకోవడం బరువు పెరగడానికి దారితీస్తుంది. ఒంటరితనం, బాధ లేదా కాలక్షేపం కోసం అతిగా తినడం మానాలి. భోజన సమయంలో టీవీ, మొబైల్ వంటి పరధ్యానాలు లేకుండా, ఏం తింటున్నామో, ఎంత తింటున్నామో శ్రద్ధగా గమనించాలి. ఆహారం రుచిని ఆస్వాదిస్తూ నెమ్మదిగా తినాలి. క్యాలరీలపై అవగాహన ఉంచాలి. ఒక పూట ఎక్కువ తీసుకుంటే, తర్వాతి పూట తగ్గించాలి. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, శారీరక శ్రమ, ఆరోగ్యకరమైన జీవనశైలి, తగిన నిద్ర, ఒత్తిడి నియంత్రణ వంటివి ఊబకాయాన్ని అరికట్టడంలో సహాయపడతాయి.

**యువత, పిల్లల్లో ఊబకాయం..**
'వరల్డ్ ఒబెసిటీ ఫెడరేషన్' ప్రకారం, ప్రాసెస్డ్ మరియు ప్యాక్ చేసిన ఆహారాలు యువత, పిల్లల్లో ఊబకాయానికి ప్రధాన కారణం. అదనంగా, మొబైల్ ఫోన్లు, టీవీలకు అతిగా అలవాటు పడడం, ఆటస్థలాల్లో శారీరక ఆటలు తగ్గిపోవడం కూడా ఈ సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి.

**ఊబకాయం అంటే ఏమిటి?**
శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోతే దాన్ని ఊబకాయం అంటారు. దీన్ని బాడీ మాస్ ఇండెక్స్ ద్వారా కొలుస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం..

- 18.5 కన్నా తక్కువ: తక్కువ బరువు
- 18.5-24.9: సాధారణ బరువు
- 25-29.9: అధిక బరువు
- 30 కన్నా ఎక్కువ: ఊబకాయం

**ఊబకాయానికి కారణాలు**
- జన్యుపరమైన అంశాలు
- అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు
- శారీరక శ్రమ లేకపోవడం
- వాతావరణ కారణాలు
- కొన్ని ఔషధాల వాడకం

ఊబకాయం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు
అధిక బరువు ఉన్నవారికి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉంది :
- టైప్-2 మధుమేహం
- అధిక రక్తపోటు
- గుండె జబ్బులు - ఫ్యాటీ లివర్
- మానసిక ఆరోగ్య సమస్యలు
- మహిళల్లో గర్భధారణ సమస్యలు



# కృష్ణ ఫరార్..!

# ఉద్యోగాల పేరుతో కుచ్చుటోపీ





- డిజిటల్ మైక్రో ఫైనాన్స్‌లో ఉద్యోగాల పేరిట భారీ మోసం ■ 4వందలకు పైగా నిరుద్యోగులతో చెలగాటం
- మైక్రో ఫైనాన్స్‌లో ఉద్యోగం ఇచ్చేందుకు ఒకొక్క అభ్యర్థి నుంచి రూ. 20వేలు వసూలు
- ఉట్నూర్, ఆదిలాబాద్, జైనూర్‌లలో మైక్రో ఫైనాన్స్ ఆఫీసులు ■ మైక్రో ఫైనాన్స్‌లో పని లేదు.. జీతం లేదు
- ఎన్ఆర్ఐ నంటూ ప్రగల్బాలు ■ సామాజిక సేవ చేసందుకే వచ్చానని నమ్మించిన ఘనుడు
- రిమ్స్‌లో రూ. కోటి 60 లక్షలతో పరికరాలను అందజేత అని ప్రచారం ■ వడ్డీ వ్యాపారుల కబంద హస్థాల నుంచి కాపాడేందుకు పేదలకు డిజిటల్ మైక్రో ఫైనాన్స్ ద్వారా అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తానని ప్రచారం
- జీతాలు అడిగితే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకొని ఫరారైన చైర్మన్ కృష్ణ
- ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు ■ పోలీసుల అదుపులో ముగ్గురు



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

అతను జె. కృష్ణ..ఎన్ఆర్ ఐ గా ప్రజలకు పరిచయం చేసుకొన్నాడు..ఎ కె గ్రూప్ డిజిటల్ మైక్రో ఫైనాన్స్ చైర్మన్‌గా బిల్డప్ ఇచ్చాడు. సామాజిక సేవ కోసం వచ్చానని నమ్మబాలికాడు.. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపడమే తన లక్ష్యమన్నాడు.జనాన్ని ఆకర్శించేందుకు రెండు, మూడు సామాజిక కార్యక్రమాలు చేసాడు. వడ్డీ వ్యాపారుల కబంద హస్తల నుంచి పేదవర్గాల ప్రజలను కాపాడేందుకు తానే తక్కువ వడ్డీతో ఎలాంటి షూరిటీ లేకుండా రుణాలు ఇస్తానని ప్రకటించాడు. డిజిటల్ మైక్రో ఫైనాన్స్ పేరిట దుకాణం తెరిచాడు. ఉట్నూర్, ఆదిలాబాద్, జైనూర్‌లలో డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కార్యాలయాలు తెరిచాడు. తమ వద్ద పని చేయడానికి సిబ్బంది కావాలని తన అనుచరులతో గ్రామాల్లో ప్రచారం చేయించాడు. ఆ ప్రచారానికి నిరుద్యోగ యువత ఆకర్షితులై ఉద్యోగం కోసం క్యూకట్టారు. ఇదే అదునుగా భావించి ఉద్యోగం ఇస్తానని ఒకొక్కరి దగ్గరి నుంచి రూ. 20 వేలు వసూలు చేసాడు. సుమారు నాలుగు వందలకు పైగా అభ్యర్థుల నుంచి డబ్బులు వసూలు చేసాడు. లక్షలు పోగు చేసుకొన్నాడు. డబ్బులు చెల్లించిన వారు తమకు ఉద్యోగాలు వచ్చాయని సంబర పడ్డారు. కానీ నెలలు గడుస్తున్న డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కాలాపాలు ప్రారంభం కాలేదు.. జీతాలు చెల్లించలేదు. ఆందోళన చెందిన అభ్యర్థులు ఆదిలాబాద్, ఉట్నూర్ డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కార్యాలయాల ఎదుట ఆందోళనకు దిగడంతో డిజిటల్ మైక్రో ఫైనాన్స్ చైర్మన్ గా వ్యవహారిస్తున్న జె.కృష్ణ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకొని ఫరారయ్యాడు. తాము మోసపోయామని తెలుసుకొన్న బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కృష్ణ అనుచరులు ముగ్గురిని ఉట్నూర్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని వారిని నిలువెల్లా దోచుకొనే రెండు కాళ్ళ ఆధునిక మృగాల తాకిడికి పేద ప్రజలు, నిరుద్యోగులు మోసపోతూనే ఉన్నారు. ఉద్యోగాలు, రుణాలు ఇస్తాని నమ్మించి మోసం చేసిన ఎస్కె గ్రూప్ డిజిటల్ మైక్రో ఫైనాన్స్ ఉదంతం చర్చనీయాంశమైంది. ఉద్యోగాల పేరుతో లక్షలాది రూ పాయలతో ఉడాయించిన కృష్ణపై బాధితులు ఉట్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కృష్ణ ఫరారీలో ఉండగా ముగ్గురు అనుచరులను పోలీసులు విచారిస్తున్నారు.












## నిందితులను పట్టుకుంటాం..

ఉద్యోగం పేరిట ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వొద్దు. అలాంటి వారిపై పోలీసులకు సమాచారం అందించాలి. డిజిటల్ మైక్రో ఫైనాన్స్ పేరిట మోసం చేసిన వ్యక్తులపై బాధితుల ఫిర్యాదు మేరకు ఇప్పటికే కేసు నమోదు చేశాం. ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నాం. ప్రధాన నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. త్వరలోనే పట్టుకున్నాం.

–ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# కిశోర బాలికల సంక్షేమానికి కృషి



ఆసిఫాబాద్, జూలై 16 (ప్రభాత సమాచారం)

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికల సంక్షేమానికి కృషి చేస్తున్నామని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా అన్నారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్‌లో బుధవారం ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం కింద రూ.19 లక్షలతో నిర్మించిన ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వెంకటేష్‌దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవ లక్ష్మిలతో కలిసి సందర్శించారు. కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందిస్తున్న పోషక ఆహారంపై సమీక్షించారు. పిల్లలతో అక్షరాభ్యాసం చేయించి వంటశాలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు, టీచర్లు ఏకరూప దుస్తులు ధరించడంపై అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు సరైన సమయంలో పోషక ఆహారాన్ని అందించాలని చెప్పారు. బరువు, ఎత్తు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఆంగ్లంలో రాసిన కథలపై విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, ధ్రువపత్రాలు అందజేశారు. భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ సౌజన్యంతో అందించిన సంచార సైన్స్ ప్రయోగశాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ వెంకటేష్‌దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్‌బాబు, కోవ లక్ష్మితో కలిసి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారికి సేవలు అందిస్తున్న డయాలసిస్ సెంటర్, ఆసుపత్రిలో వార్డులు సందర్శించారు. అనంతరం కలెక్టరేట్‌లో మంత్రిని సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

శ్రీరాంపూర్, జూలై 16 (ప్రభాత సమాచారం)

సింగరేణి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్)కు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, కార్మిక పారిశ్రామిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సింగరేణి 11 ఏరియాల టీబీజీకేస్ ముఖ్య నాయకులు అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్‌తో సమావేశం ఆయ్యారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు చేసే దాకా పోరాడాలన్నారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేయాలని బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పన్నుతున్న కుట్రలను తిప్పకొట్టాలన్నారు. టీబీజీకేఎస్ ఇన్‌చార్జిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నుంచి నుంచి టీబీజీకేఎస్ ఇన్‌చార్జిగా యూనియన్ వ్యవస్థాపకుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను నియమిస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. త్వరలోనే యూనియన్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్‌ను తెలంగాణ భవన్‌లో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, చీఫ్ ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, నాయకులు సన్మానించారు.

